సుబ్రాయులు నాయుడు, ఎస్.

నలువురుమంత్రుల కథ

చెన్నపట్టణము, 1917

Record no. 736

Subrāyulu Nāyuḍu, Es.

Naluvurumantrula katha

Cennapaṭṭaṇamu, 1917

Record no. 736

సుబ్రాయులు నాయుడు, ఎస్.
నలువురుమంత్రుల కథ / ఎస్. సుబ్రాయులునాయుడుగారిచే వ్రాయబడినది.
చెన్నపట్టణము: కుప్పుస్వామిమొదలారి, 1917.
64 p. ;18 cm.
Record no. 736

Subrāyulu Nāyuḍu, Es.
Naluvurumantrula katha / Es. Subrāyulunāyuḍugāricē vrāyabaḍinadi. - Cennapaṭṭaṇamu: Kuppusvāmimodalāri, 1917.
64 p. ;18 cm.
Record no. 736

చరిత్ర

నలుగురు మంత్రుల కథ

శ్రీరస్తు.

శ్రీరామచంద్ర పరబ్రహ్మణేనమః.

నలువురు మంత్రులకథ.

ఇది,

ఎస్. సుబ్రాయులు నాయుడుగారిచే,

వ్రాయబడి.

వేలూరు.

కృష్ణస్వామి మొదలారివారి

అమెరికన్ డైమండు ముద్రాక్షరశాలయందు

ముద్రింపించి ప్రచురింపఁబడియె.

చెన్నపట్టణము.

1917.

ప్ర. కొంగల కీను అపుటకు దేనితో ఆలోచించెను?

ఉ. కాకితో.

ప్ర. అందుకు కాకిచెప్పిన సదుపాయ మేమి?

ఉ. ఒక చేపను తెచ్చి కండతుండములుగాచేసి ఆతునక లును ఒక ముంగిసమొదలు పాముయొక్క దాక నేలమీద పడవేయమని చెప్పెను.

ప్ర. ఆవల జరిగినది యేమి?

ఉ. కాకిచెప్పి[న]ప్రకారము కొంగచే

...లనుతనుచు పుట్ట...వచ్చెను ...అపుట్టపైకివచ్చియున్న ...మునుసయితము చం[పితినేను.]

ప్ర. ఈ కథకు నీతియేమి?

ఉ. పరులను చెరపఁగోరువాఁడు తుగకు తానే చెడిపోవును.

ప. పరులన్, చెరుపన్, కన్, యత్నించువాఁడు, ఎ, చె డును, ముంగిచేన్, పామును, చంపింపన్, పూనుకొన్నకొం గగతి, యేమి, అయ్యోన్, ముంగి, వచ్చి, కొంగగ్రుడ్లనున్, పా మును, మ్రింగెన్, కాదె.

అ. పరులన్-ఇతరులను, చెఱుపంగన్-చెఱుపుటకు, యత్నించువాఁడే-ప్రయత్నపడువాఁడే, చెడును-చెడిపోను, ముంగిచేన్-ముంగిసచేతను, పామును-సర్పముఘ, చంపిం పన్-చంపించుటకు, పూనుకొన్నకొంగగతి-దలంచినకొం గసమాచారము, ఏమియయ్యో-ఎట్టిదయ్యో, ముంగి-ముంగి స, వచ్చి-పొదనుండివచ్చి, కొంగగ్రుడ్లనున్-కొంగపిల్లలు ను, పామును-సర్పమును, మ్రింగెన్-మ్రింగునుగదా.

ఆగమమనగా ఒకయక్షరము ఎక్కువగా వచ్చుట.

...డవవాచక పుస్తకమునకు టిప్పణము.

...యన మనగా నేమి?

...డు ఉత్తరమునుండి దక్షిణమునకుఁ బ్రయాణ చేయు నాలుమాసముల కాలము.

...నుగు నెలలో నెప్పుడువచ్చును?

మాసములో నొకతిథియందు.

...నెల అప్పు డేదిగానుండును?

...ల 6,7 తేదులు అగును.

...మనగా నేమి? [ము.

...దక్షిణమునుండి ఉత్తరమునకు మాఱుకాల...

...నుగు నెలలో నెప్పుడు ఆరంభమగును?

...మాసములో నొకతిథియందు.

...ఇంగ్లీషు నెల యేది?

...నెల 13,14 తేదులగును.

...కటికి వారము లెన్ని? ఉ. నాలుగు.

...నకు దినము లెన్ని? ఉ. ఏడు.

...కెన్ని జాములు? ఉ. ఎనిమిది

...ఎన్ని, రాత్రి ఎన్ని?

4. రాత్రి 4

...ము కెన్ని గడియలు? ఉ. ఏడున్నరగడియలు.

...కు గడియ లెన్ని? ఉ. అఱువది.

...యకు ఎన్ని విగడియలు? ఉ. 60 విగడియలు.

...ఎన్ని విగడియలు? ఉ. రెండున్నర

...చక పుస్తకమునకు టిప్పణము సంపూర్ణం.

ఉ. నక్కయును, కొక్కెరయును.

ప్ర. కొంగకు తలయు మెడయు ఎట్లుండును?

చంద్రరేఖ-చంద్రునికళ	మొలక-వంకఱ;
దినములవరుసను - దినక్రమ	చంద్రగ్రహణ...

శ్రీ ర స్తు.

నలువురుమంత్రులకథ.

కం. శ్రీసుఖసంధాన మహా
యాసము లోకత్రయోదయస్థితిలయసం
భాసాధారమ్ము రమా
వాసవరకృపాకటాక్షవర్షమభయమా.

కం. నలువురు మంత్రులకథ నే
దెలుగున రచియింతు ద్రవిడదేశమునందుం
విలసిల్లుదాని శేషా
చలపతికరుణాకటాక్షసాహాయ్యమునన్.

కం. అపరోక్షానుభవాత్ముం
డపగతకలికల్మషుండు హరిహరనిభుం డా
త్మపదరతుండు నకుళాభర
ణపురుండను సుబ్బరాయనాముండ నవనిన్.

సకలసౌభాగ్యంబులకు నాకరం బై ధరణీరమణీమణికి భూషణాయమానం బై స్వర్గంబునుం బోలి యలకాపురంబు విలసిల్లును. అప్పురవరంబును గుమారాయితశక్తిశాలి యగుచుం జెన్నొందుచిత్రవర్మం డనురా జేలుచుండును.

ఆడుదు-కదలదు, హస్తములు-
వేగము-వడి కానరావు-తెలియవు
ఈదును-తేలును నిడుద-పొడుగు
ఇరుప్రక్కలు-రెండుతట్లు మొన-తుద
చర్మము-తోలు పల-చిక్కము
సాహాయ్యము-తోడు గాలము-ముల్లు
సంచరించును-తిరుగును జాలరులు-చెంబడివారు

ప్రశ్నోత్తరములు.

ప్ర. చేపలకు యెక్కడ ఊపిరి ఆడును? ఉ. నీళ్ళయందు.
ప్ర. చేపలు నీటిలో ఏలాగున పోవును?
ఉ. మిక్కిలి వేగముగా పోవును.
ప్ర. చేపల ఆకృతి ఎటువంటిది? [గలిగియుండును.
ఉ. శరీరమునిడుదైనదుముబలిసి ఇరుమొనలయందుసన్న
ప్ర. చేపలకు తోకవలన ఏమి ప్రయోజనము?

లోపము అనగా లేకపోవుట.

ఉ. 6. శిశిర ఋతువు 1, వసంత 2,
తువు 3, వర్షఋతువు 4, శరదృతువు 5,
ప్ర. వసంతఋతువులలో నేమిగలుగును?
ఉ. చెట్లు చిగిర్చి పుష్పములు పూయును
ప్ర. గ్రీష్మఋతువులలో నేమిజరుగును?
ఉ. ఎండలు నిండుగా గాయును.
ప్ర. వర్షఋతువులలో నేమితటస్థించును?
ఉ. వాన లెక్కువగా గురియును.
ప్ర. శరదృతువులో నేమి విశేషముగానుండును?
ఉ. మంచివెన్నెలలు గాయుచుండును.
ప్ర. హేమంతఋతువులో నేమి విశేషముగా
ఉ. మంచు.
ప్ర. శిశిర ఋతువు ఎట్టికాలము? ఉ. చల్ల
ప్ర. ఆయనములెన్ని? అవేవి?
ఉ. 1 దక్షిణాయనము, 2 ఉత్తరాయనము.

ఆప్రభుసర్వ్యుని ధర్మప్రభుత్వంబు నేమని కొనియాడ నగు. అన్నదానంబును వస్త్రదానంబును జరుగనియిల్లు నందునకైన నావీట గానరాదు. ఎలుకపిల్లలకుఁ జన్నిచ్చి పెంచి పిల్లులు సాకును పిల్లులును గుక్కలును గలసి మెలసి యొక్కచోట పుల్లెయందు గతుకును ఏళ్లదరులయందు జింకలును బులులును జేరి నీరును ద్రావును. జారచోరములను పదంబులే యాపురంబువారికిం దెలియవు.

ఇట్టిపత్తనంబున నెల్లిసెట్టి యనునొకచేరికలడు. అతనికొకయొంటె చాలదినంబుల నుండియుండెను. అది ముసలిదైనందున నాయొంటెకు నాయజమానుడు పనులం బెట్టడు. ఆయొంటె తనయింటికివచ్చిన వెనుక నీతనికన్ని సౌభాగ్యంబులు కలుగుటచేత దానిని విడువ నొల్లడు.

అది ప్రతిదినము మేతకై యడవికిం బోయి సాయం సమయంబున గొడ్లతోడ నింటికి వచ్చుచుండును. వాడుక మేఁఅకు నది యడవికిం బోయి యొకనాడు రాదయ్యె. వర్తకునిగుండె నీరయ్యె. అతండు వెదకికొనుచు వనమార్గంబునం బోవుచుండెను. అతనికెదుట మహామహిములగువారు నలువురు వచ్చుచుండిరి. వర్తకుఁడు వారిం గని నమస్కరించెను. నలువురు నావర్తకుని నాశీర్వదించిరి.

అయ్యలారా! మీయెదుట నేదేని నొకయొంటె వచ్చెనా? మీరు చూచి యుంటిరేని, నది యేవైపున కేగెనో దయచేసి చెప్పుం డని వర్తకుం డడిగె.

వారలు నలువురు నొకరిమొగం బొకరుచూచుకొనిరి ముసిముసినగవులు మొగంబున మొలకలెత్తెను.

ఒందొకడు.—నీయొంటె వెనుకటియెడను కాలుకుంటియే? యని యడిగె.

రెండవ వాఁడు.—కుడికన్ను గ్రుడ్డిదియో? అనియె.

మూడవ వాఁడు.—తోకనిడుపో? యనె.

కడపటియతఁడు.—కుడిప్రక్క పండ్లు లేవు గదా? యని నగిరె.

వర్తకుఁడాసంగతి విన్నతోడనే యతనికిమొగంబునం దెలివిపుట్టెను. మేను పులకరించెను. కంఠంబున గద్గద స్వరంబు చూపట్టెను. వారినిఁ దన చేతు లెత్తి మ్రొక్కెను.

"మహానుభావులారా! మీరుచెప్పెడిగుఱుతు లన్నియును నాయొంటెకుం గలదు. దానిని మీరెటఁ గంటిరి. మీరు మహానుభావులరు. తమకు నాముసలియొంటెచేఁ బ్రయోజనం బేమి గలదు? అది నాప్రాణపదం బగు సొమ్ము. అది నాయిల్లు మెట్టినదిమొదలు నాకన్నియు సమకూరుచు వచ్చుచున్నది. దానిని విడువ నాకు మనసు పుట్టదు,, అని దీనస్వరంబున వారికి మ్రొక్కెను.

ఆనలువురు నితనిమాటలు వినఁగనే ప్రక్కలుబ్బ నవ్విరి. "శెట్టిగారూ! నీయొంటెను మేము కనులారఁ జూచినవారము కాము. అది పోయినజాడను బట్టి మాకుఁ

దోచినలక్షణంబుల నెఱింగించితిమి. అంతియగాని మేము నీయొంటెను జూచి దాచి మాయమాటలాడువా రము గాము. మేమిప్పుడే కొంతసేపటికిముందు నీయొంటె విషయమై యిట్టేమాటలాడుచువచ్చితిమి. ఆసంగతినే నీవు నడిగితివి. అందువలన మే మొకరిమొగ మొకరు చూచు కొని నవ్వితిమే కాని వేఱు కాదు. మేము నీయొంటెను జూడము అనిరి.

వర్తకుఁడు:-అయ్యలారా! మీయట్టివార లిటులనన నితరు లెట్లనరు? నాయొంటెపోబడినిం జెప్పి నాకు దానిఁ జేర్పించితిరేని నొక్కొక్కరికి వందరూపాయలు చొప్పున నిచ్చెదను. నేను మాట తప్పువాఁడను గాను. వర్తకులకు మాట నాణెమని మీ రెఱుంగనిదే. నన్నుఁ ద్రిప్పలం బెట్టక గుట్టును జెప్పుఁడు. మీకుఁ బదివేలనతులం జేసెద,, ననియె.

నలువురు:— సెట్టీ! నీకుఁ బిచ్చి యెత్తినదా యేమి? మేము లేదు లేదనుచుండ నొంటెను దెచ్చి పెట్టినయెడ లంచ మిచ్చెద ననియెదవు. మేలు! మేలు! నీలంచము నీ యొంటెను దెచ్చి యిచ్చును గాబోలు. నీతోటి మాటలికఁ జాలుం జాలుఁ బొమ్ము,, అని కసరుకొనిరి.

వర్తకుఁడు ‹‹ సరి, సరి, మీర లొకరితో నొకరు చేరి చెడునటులున్నది. ఎఱ్ఱగడ్డదగ్గఱ నుండుపాలకు నాగుణంబు

పట్టువడక యుండునా? పట్టిసను పాలు పాలుగ నుండునే కాని యెఱ్ఱగడ్డ కాదుగదా! ఇదియేటిమాట? మీ నలువురిలో నెవరైనను మంచివా రుండక పోవరు. ఒకరివలన మఱియొకరు పేరేల చెఱచుకొనియెదరు. నాయొంటెనెచట దాచినది తెలియంబఱచి ఘనతను వహింపుడు,, అనియె.

నలువురు ‹‹ సెట్టిబిడ్డ డన్న నీవలె నుండవలయును. మే మూఱక యుండ నుండ దగ్గఱకు వచ్చితివి కాఁబోలు, పెంకెలతోటి పరిహాస మింతకు రాక మఱి యెంత నుండును. మ మ్మనవలయును గాని ని న్ననసేల? బుద్ధిగల వాఁడ వైతివేని, నీకాలికి బుద్ధినిం జెప్పుము. మమ్ముల నూఱక దారి యడ్డగింపకుము పో పొమ్ము,, అనిరి.

వర్తకునకు నింతిం తనరాని కోప మెట్టులో వచ్చెను. దేహము వణకం జొచ్చెను. మీసలు నిక్కఁ బొడుచుకొనియె. వెచ్చనూర్పులు నిగిడెను. తనయొంటె నపహరించిన వారలువీరే యని తీర్మానించుకొనెను. వార లెట్టిపరువుం గలవారో యను విచారము సున్నయయ్యెను. వారలపైఁ దన వేఁడిచూపులం బ్రసరింపఁ జేసెను. కొంతవఱకుదిగువను మీఁదను జూచెను. ఒకదగ్గుదగ్గి గొంతును నిలువరించెను.

తన రెండుచేతులను వారిమొగంబుల కడకుం గొని పోయి ‹‹ధూర్తులారా! మీరు గడిదొంగ లని తెలియక యింతసేపు మీతో మాటలాడితిని. పిడికెడన్నములో

గుమ్మడికాయను దాపఁజూచెదరు అది జరిగెడిపనియే ? నాయొంటెను మీరు చూడకుండినయెడల దాని కన్ను గ్రుడ్డి, కాలుకుంటి, నోరుబొక్క, తోకనిడుపుఅనియెటుల నెఱుంగుదురు. ఊఱక యొంటె నిచ్చెదరా ? దివాణంబునకు వచ్చెదరా? యని మొలగుడ్డలం బట్టికొని పీకులాడఁ దొడంగెను

బేరిసెట్టియాగడంబును గని కొంతవఱకు నలువురు ప్రమాస్వడిరి కొంతవఱకు వానిచేతనుండెడి మొలగుడ్డల నీడ్వసాగిరి. ఈమొఱకుతోఁ బెనంగులాడుటకన్న దివాణంబున కేగుటయే మిన్న యని యెంచిరి. పరుషములాడుటవలన బ్రయోజనంబు లేదని యెఱింగిరి. తిన్నని మాటల నిట్లనిరి.

అయ్యా! సెట్టిగారూ! మాపై నంత కోపము చూపకుము మాగుడ్డల విడువుము. మేమెచటికిఁ బఱువెత్తి పోము. మామాటల నమ్ముము. నీయొంటెను దొంగలించినవారము కాము. మా కాబక్కయొంటెవలన బ్రయోజనంబేమి. మామాటలు నీకు నసత్యంబు లని తోచిన యెడల నీవనినయటుల దివాణంబునకుఁ బోదము రమ్ము. మమ్ము బాధింపకుము.

వర్తకుఁడు "దొంగ లిటులుండక యెటు లుందురు. మీనిలువుటంగీలు వంకఱపాగాలు దొంగతనంబును మఱ

పించు పనియనుకొంటిరి కాఁబోలు. మాధర్మప్రభునెదుట నవి యెల్లబనికిరావు. రా రండు,, అని వేగిరించెను.

నలువురు నొకరిమొగంబు లొకరు కనుగొనుచు ముందునడువసాగిరి. వర్తకుఁడు వెనువెంట నోటికి రానిమాటలనాడుచు వెంబడించెను అందఱును రాజసమ్ముఖంబున కేగిరి.

చిత్రవర్మ్యుఁడు మహానుభావు లగునలువురు పురుషులను వారికి ముందు తనకై వచ్చెడి వర్తకునిం జూచెను. ఇట్టి ప్రభావశీలురు వీనితోడ వచ్చుటకుఁ గారణం బెద్దియో ? యని సందేహించుచుండెను. వర్తకుఁడు రాజునకు వందనంబు లాచరించెను. నలువురును దగినవిధంబున రాజునకు నభివాదనంబు సలిపిరి. రాజును వారలకుఁ బ్రతివందనంబు లాచరించెను.

రాజువర్తకునింగని "సెట్టీ! ఈ తేజోనిధుల నిచటికిం గొనివచ్చుటకుఁ గతంబెయ్యది ?,, యనియె.

వర్తకుఁడు రాజేంద్రా ! ఈనలువురు వేషంబులచే మహానుభావులై కనంబడెదరు వీర లావుతోలును గప్పికొన్న పెద్దపులులు సుమా! వీరలు మహావంచకులు పంచమహాపాతకు లన వీరికిం జెల్లును. వీరికొంటెతనంబును గంటిరే. నాయొంటెను వీరింట దాచినది గాక, యొంటె గుఱుతుల నచ్చుగొట్టినట్లు నాకే చెప్పుచున్నవారు. వీరు

కొండను మ్రింగి గట్టునఁ ద్రేపువిడచువారుగ నున్నవారు. ఇట్టి గడిదొంగలను నే నిదివఱకుఁ గన్నదియు లేదు. విన్నదియు లేదు. మీరు ధర్మప్రభుల రగుటచే వీ రపహరించిన నాయొంటెను నాకు నొసంగునటులం జేయుఁడు. మీశాసనంబు మేఱకు వీరల దండింపుఁడు. ప్రజల సుఖదుఃఖంబుల నరయువారు రాజులకుఁ దప్ప మరియెవరున్నవారు? శాసనంబుల నతిక్రమించినవార లెవరైన నేమి? దండనకుఁ బాత్రులే కదా. అని మొఱవెట్టికొనియె.

రాజు వర్తకునిమాట లన్నింటిని సావధానంబుగా విని “బ్రాహ్మణోత్తములారా! మీపయి వీఁడు నిందమోపుటచే న్యాయాన్యాయంబుల విమర్శించుటకు మునుపు మీరలు నేరంబు చేయకున్నను నేరస్థులే యగుదురు. నేరస్థులగువారలు ఎంతటి ఘనులైయున్నను సన్మానార్హులు కారు. ఇపుడు మీపై నీవర్తకుఁడు తెచ్చియుండు దావాకు నే మనియెదరు ” అని యడిగె.

నలువురు “ రాజోత్తమా! మే మీవర్తకునియొంటెను మాకనులారఁ జూచినవారము కాము. అది నలుపో తెలుపో మే మెఱుంగము. అది పోయినతీఱును గని దాని లక్షణంబుల వివరించితిమి. అంతియకాని మా కేమియుఁ దెలియదు,, అనిరి.

రాజు “ మీరు చెప్పినది నిజమేయైయుండవచ్చునని తోఁచెడిని. అయినను మీపై ఫిర్యాదు తెచ్చిన వర్తకునకును,

నీసభవారికిని నమ్మకము కలుగునటుల నిరూపించిన బాగుండు నని తలంచెద,, నని యె.

మొదటియతఁడు “ నృపాలశేఖరా! ఒంటెపోయినజాడయందు గనంబడెడి నాలుగుకాళ్లలో వెనుక యెడమకాలి గుఱుతు పడినచోట్లయందెల్ల, మన్ను వెలివిసరినటులఁ బడియుండుటచేత నాయొంటె వెనుకటి యెడమకాలు కుంటియై యుండునని తలంచి చెప్పితిని. ఒంటె యడుగిదియని చిన్నబిడ్డకైనఁ దెలిసిన సంగతియే కదా,, అనియె.

రాజును సభవారును “ ఔనౌను. యదియట్టిదే,, యనిరి.

రెండవయతఁడు “ భూపాలవరా ! ఈయొంటె పోయిన చోటుల నంతయుఁ బచ్చిక రెండు ప్రక్కలను మొలచియున్నది. అదియెడమప్రక్క మాత్రమే మేయుచుఁ బోయినందున గుడికన్ను గ్రుడ్డి,, యని మందలించితి ననియె.

రాజును సభికులును మేలు మేలని యగ్గించిరి

మూడవయతఁడు ,, సార్వభౌమా ! ఆయొంటె పోయిన గుఱుతుల జాడయందుఁ బొరకతో నూడ్చినటుల నుండినందున దానితోక నిడుపై యుండునని తలంచి చెప్పితిని, అనియె.

రాజును సభికులును సెబాస్ అనిరి.

నాలవయతండు “ మండలాధిపతీ! అదిమేసిన తావున గుడివైపున కసవు నమలంబడకపడియుండుటచేఁ గుడితట్టు ప్రక్క పండ్లులేవు అంటిని.

రాజును సభికులును ,, ఔరా ! యిప్పుడు తెచ్చిన దావా విషయమింతయేనా ? యని నవ్విరి. వర్తకునింగని,, సెట్టీ వీరు నీయొంటె లక్షణంబు లెట్లెఱింగిరో యిప్పుడు తెలిసికొంటివా ? ముందు వెనుకలు యోచింపక గొప్పవారల నవమానపఱచుట తగునా ? ఇట్టి నడత నీయందు నిది మొదటిదైనందున నేడు మన్నించితిమి. ఇకపై నిట్టిమూర్ఖతను వహింపకుము. ఇంటికింబొమ్ము ,, అని రాజు చెప్పెను.

వర్తకుఁడు ,, రాజోత్తమా ! యిప్పుడు పోఁగొట్టుకొన్న యొంటె నా ప్రాణంబులకు సమానమైనది. అది లేకున్న నా వర్తకము జరుగదని యెంచెద. ఇఁక నేమి చేయుదు ? నని పెద్దపెట్టున గొంతెత్తి యేడువం దొడంగెను.

రాజువాని యాగడంబును గని,, మేలు, మేలు, పెద్దల నవమానించుటను మన్నించినదే యొకబహుమతి యని యెన్నుము. అయినను నీవలన నిట్టిమహానుభావుల దర్శనంబు నాకు ప్రాప్తించుటచేత, నొకపారితోషిక మిప్పించెద. అంతటితోఁ దృప్తి హొంది యింటికి దారిబట్టుము — సేవకా ! యిటురమ్ము. ఈ శెట్టికి వేయురౌప్యముల నేనియ్యమంటి నని బొక్కసదారునకుం జెప్పుము. వీనినిందొడుకొనిపొమ్ము. అని యుత్తరవిచ్చెను.

వర్తకుఁ డుప్పొంగి ' రాజోత్తమా ! దేవరవారి కడుపెప్పుడు చల్లనై యుండవలయు నాకదియ పదివేలు

అని మాటిమాటికి మ్రొక్కుచు, నలువురింగని "అయ్యలారా ! యీనాతప్పును సైచి రక్షింపుఁడు ., అని వారి క్షమాపణలం గొనుచు సేవకు వెంటం బోయెను

చిత్రవర్మ యానలువురకు నాసనంబుల నొసంగెను నలువురును సుఖాసనాసీనులైరి.

రాజు మహాత్ములారా ! మీ పేరును వహించి "యే యక్షరములు పెంపు గనుచున్నది. తాము నివసించు భాగ్యమే యూరు పడసియున్నది? ఏనరపాలశేఖరుఁడు తమప్రాపున సుఖించుచున్నవాఁడు? నాకెఱింగింప నిచ్చఁ గొంటిరేని నెఱింగింపుఁ డని వేడికొనియె.

వారలయందొకఁడు రాజును దీవించి,, రాజోత్తమా! నా వెంబడిఁ గూర్చున్న యతడు బోధచంద్రుఁడు అల్లతడు బోధాకరుఁడు. ఆయతఁడు బోధభూషణుఁడు అని యెఱింగించెను. అంత బోధచంద్రుడు రాజుంగని రాజేంద్రా ! మమ్ములమువ్వురిని నెఱింగించిన యతఁడు బృహస్పతిని ధిక్కరించు బుద్ధిఁగలవాఁడు మహామహిముఁడు. మాకందఱికిని మిన్నయగువాఁడు బోధాదిత్యుండను పేరంబరగును. మేము నలువురము మధురాపురంబున నవక్రవిక్రమంబున నేలుచున్న విజయకేతువు ప్రధానులము విధివశంబున మాకును నతనికిని మనస్తాపము సంభవించెను. మదికిఁ గొఱత గలపట్ల నెవ్వఁడుండును? మేమతని మొగంబుజూడనొల్లక

పరదేశులమై వచ్చుచుంటిమి. వచ్చువార మూఱకరాక మూఘనితో ముచ్చటలాడితిమి. తమదర్శనంబు గంటిమి. మావృత్తాంత మిదియె. మామనసునకుఁ గూర్చువారలెవ రున్నను వారికడ నుండు నటులఁ దీర్మానించికొని పోవు చున్న వారము ,, అనియె

చిత్రవర్మయు సభికులును వీరివినయవిధేయతలకును బుద్ధిసూక్ష్మతకును విస్మయంబుచెందిరి. ఇట్టివారలను మంత్రులుగాఁ గలరాజుభాగ్య మెట్టిదో యనియూహించెను. వీరినిప్రధానులుగా జేయవలయునని యెంచెను. సభికులకుఁ దనయభిప్రాయ మెఱింగించెను సభికులెల్లఱు నామోదించిరి.

రాజువారలంగని “మహాత్ములారా! మీరలికపై నెచటికిని బోవలసినది లేదు. విజయకేతువు నొద్దఁ దామెటుల మెలంగితిరో యట్టులన యుండుచు, నన్నును నారాజ్యంబును ధన్యంబుచేయుఁడు. మహాత్ములదర్శనం బూఱక పోవునా ? వేఱుపోకలం బోక నామాటనంగీకరించి యిట నిలువుఁడు ,, అని వేడికొనియె.

నలువురు నొక్కటే మనస్సుతో నలకాపురియందునిలుచుటకు నామోదించిరి. రాజుతగుపరిచారకులచే వలయు నదియంతయు నవారిగా నమరించి గారవించెను అదిమొదలు వారు నలువురును రాజునకు మంత్రంబులయందు

హాసయంబు చేయుచు, కంటిని ఱెప్పవలెఁ గాచియుండిరి. వారలు పగటియందు మాత్రమేగాక రాత్రులందును జామున కొకరువంతున రాజుశయ్యాగృహంబును గాచి యుండిరి. శయ్యాగృహమొక్కటియేకాక యొక్కొకఁడును తనజామునందు నూరంతయు గస్తి తిఱిగి వచ్చును.

ఇటులం గొంతకాలము జరిగెను. రెండవజామువంతు బోధాదిత్యునకు వచ్చెను పట్టణమును దిరిగి వచ్చునపుడు రాత్రి పంద్రెండుకు సమీపమైయుండె. అందఱును నిద్రించుచుండిరి చీమ చిటుకు మన్నను దెలియునంతటినిశ్శబ్దము భయంకరమై యుండెను. అప్పుడప్పుడు ఎలుకలకై తిరుగులాడుచు గుండ్రలుగోలుపు గూబలశబ్దంబు దప్ప మఱియేమియు లేకుండెను అట్టియెడ నున్నట్టుండి యొకయేడుపు చప్పుడు పుట్టెను. ఏమని చెవియొగ్గివిన నదియాఁడుదాని కంఠస్వరమై యుండెను. ఊరికిను త్తరంబుననుండి వచ్చునటులఁ దెలిసికొనియె. అతఁడు చేతఁగత్తిం బట్టినవాఁడగుటచే నిర్భయుండై యాచప్పుడువచ్చెడి దిక్కుంగూర్చి పోయెను ఇంతరాత్రియందునేడ్చువా రెవరై యుందురో యేదుష్టులా స్త్రీని నేవిధంబున బాధించుచున్నవారో లేనియెడనామె యిట్టులేలరోదనంబు చేయును. అని పరిపరివిధంబుల యోచన లతనికిం బుట్టెను పోవంబోవ నొకదేవళంబగుపడియె. అది గ్రామదేవత గుడియై యుండె. ఆదేవళంబులోననుండి

యేడుపు చప్పుడు వచ్చుచుండెను. బోధాదిత్యుఁడు జంకు లేక దేవళంబు చొచ్చెను.

ఆస్థానమంటపంబున మినుకుమినుకు మనుదీపంబును ఆదీపపు వెలుతురునఁ దల విఱియంబోసికొని యేడ్చుచున్న యొకలావణ్యవతిం జూచెను. ఆమెయేడ్పునకుఁ గారణంబును దెలియంగోరి "ఎవరక్కడ! ఈయర్ధరాత్రియందు నిచట జంకులేక యేడ్చునీవెవరవు. నీవెందుల కేడ్చెదవు? ఎఱింగింపుము" అని గద్దించి యడిగెను.

ఇదివఱకు నేడ్చుచుండిన యానారీమణి యామాట తన చెవులంబడఁగనే, తనయేడ్పును నిలిపెను. అట్టహాసంబు చేసెను. ఎవరక్కడ! యనినన్నునడుగుపాటివాఁడునీయూరనున్నాఁడా? అట్లునన్నడుగుటకు నీగుండెయెంత దిటవురా. నన్నెఱుంగవు కాబోలు. నీయట్టివారి నేనెందఱిని జూచియుండను. అనుచుఁ బండ్లుపెటపెట గొఱికి యార్భటించెను.

ఈగడిబిడివలన నితం డేమియనుటకు రాక నిశ్చేష్టితుఁడయ్యెను. కొంతవడికిఁ దెలివి తెచ్చుకొని గ్రామదేవతయని నిశ్చయించెను కత్తి నటుబెట్టెను. నేలపై సాష్టాంగంబుగఁ బ్రణామంబు లాచరించెను. లేచి నిలువంబడి చేతులొగ్గి.

తల్లీ! నతజనకల్పకవల్లీ! కాళీ! చికురాళీ! అమ్మా! బంగరుబొమ్మా! నీవనియెఱుంగక ధిక్కరించిన నన్నుక్ష

మింపుము. లోకంబుపాటి వనితవని యటులనదలించితి. త్రిలోకజననివగు నిన్ను నధిక్షేపించి పలుకుటకై శంకించెద. నన్నుంగాపాడుము. తల్లీ! నిన్ను స్తుతింపనేనెంతటివాఁడను పసిబాలుండను. నీబిడ్డడను బోధాదిత్యుఁడను ఈపురంబేలు రాజశిఖామణి మంత్రులయందొకండను పురశోధనకై వచ్చునపుడిటనుండి యొకయేడ్పుచప్పుడు వినంబడెను. అది యరయుటకై యిటువచ్చి యాచప్పుడునకుఁ గారణంబు నీవని యెఱింగితిని. జగంబులన్నింటిని ద్రిప్పలంబెట్టుచు నేత్రిప్పలంబడని నీకుఁగొఱంత యెక్కడిది? కొఱతలు లేక యేడ్చుటెందుకు? ఈనీబిడ్డని సంశయంబును మాన్పి బ్రోవవే యని విన్నవించెను.

భద్రకాళి ప్రసన్నముఖి యయ్యెను అన్నా! బోధాదిత్యా! నీవా! యిటురమ్ము. నేనెవరోయనియనుకొంటిని. నాయప్పా! నాకెంతభయపడితివి గదరా? కూర్చొనుము. నాకొఱతను జెప్పనుంటివే చెప్పుటకడ్డిలేదు. దానినీవు యోచించి తీర్పఁగలవా? తీర్చెదనని గట్టిమాటయిమ్ము. సరి సరి: నీవలనఁ గాక మఱియెవరివలన నగును. సావధానంబుగ వినుము. మనరాజు చిత్రవర్మ బహుధర్మాత్ముఁడు. సగరునివంటివాఁడు. నేనెందఱినో రాజులనుజూచితిని కాని యితనివలె నెవరును లేరు అట్టివానికి నొకవిపత్తు కలుగఁగలదు. అది యెట్లు తీరునో? ధర్మాత్ములకును విపత్తులు రాఁదగినదా యని నామనంబునం దలపోయఁ దలపోయ

నాకుం దెలియక యేడుపువచ్చెను. నేనేడ్చుటకు నిదియ కారణంబుగాని మఱి వేఱు లే" దని చెప్పె

బోధాదిత్యుని గుండెలు బ్రద్దలయ్యెను. తన్నుం గాచువానికి నాపదలు కలుగఁగలవని వినిన వాఁడెవఁడు దుఃఖింపఁడు? ఱాతిగుండెవాఁడు నుండఁడు. అవయవములు నిస్సారంబులయ్యెను. నిప్పులయందు వేసినట్లు మేను మండెను. చెమ్మటలు గ్రమ్మెను. కొంతవడికిఁ దెలివి తెచ్చుకొనెను భద్రకాళికి మ్రొక్కెను.

మహామాయీ! త్రిలోకానుయాయీ! ఆయాపద లెట్టివో? యెఱింగింపుము. నీసంపూర్ణకటాక్షంబు నాపై బ్రసరించునేని రాజునకు మూఁడుకీడుల నన్నింటిని బాప సమర్థుండ నగుదును. ఇదుమ లివి యని యెఱిఁగియుండిన యెడ దానికిఁ బ్రతీకారము వెదకికొనవచ్చును. అని విన్నవించుకొనెను.

అది విని యాభద్రకాళి యతనికింగల ప్రభుభక్తికి మెచ్చుకొనెను. మందహాసంబు చేసి తలయూచెను. దగ్గఱకుఁ జేరందీసి మేను నివిరెను. సకల కార్యంబులందును నీకు జయంబు గలుగుఁ గాతమని దీవించెను. బోధాదిత్యా! నామాటను జెవియొగ్గివినుము. రాజునకు సంభవింపం గలకీళ్లను మాపుట కొద్దిపాటియని యెంచకుము. తీర్చువారల ప్రాణమునకే యెసరుపెట్టునదిసుమా. నీబుద్ధి

బలము చేతను, నీలోడివారి సాహాయ్యమునను మెలఁకువతో గార్యంబులం జేయుము. ఏమియో చెప్పుచున్నానని యెన్నకుము. బిడ్డా! రేపు సూర్యుఁడుదయించిన దే మన దేశంబునఁ బైరగు మల్లెపూరాజనాలు కానుకగా రాఁగలదు. అది వచ్చిన దే రాజు తన కాబియ్యపన్నమును వండిపెట్టుఁడని పరిచారకుల కాజ్ఞాపించును. అతండా నంటకంబుఁ దినిన వెంటనే యమపురి కేగఁగలఁడు. అన్నంబు తిన్నవాఁడు చచ్చునను వదంతి యెచ్చటను లేదే. ఇది యేమి బూమెయైయున్నదని తలువకుము. అన్నమును తిని చచ్చువానిని జావక యడ్డగించుటకు నెవ్వరికిని దరంబుగాదు. అన్నాశనంబుచేఁ జచ్చునట్టుల నతనికి విధియును లేదు రేపటికిఁ దేఁగలవడ్లను దంచి వండకుండిరేని నతనికెట్టి యిక్కట్టును లేదు. ఆవడ్లయందుఁ గలదోషం బెది యంటివేని వినుము. ఈరాజనాలను విత్తినమడి యతి విశాలమైనది. అందు సాధారణంబుగా కర్కోటకాది నాగరాజులు విచ్చలవిడి సంచరించుచుందురు. అదేమి వింతయోగాని యీయేడు రాజనాలు నుతిమీఱి పండినేలమట్టముగా వ్రాలియుండెను. అపుడు ప్రాణస్నేహితులై యుదివఱకుండిన గుళిక కర్కోటకులకు స్త్రీవిషయంబున మాటలు పెఱిగి యంతకంతకు హెచ్చి తీఱని పోరై ముగిసెను. వారియిరువుర కోపంబునఁ బుట్టినవిషంబు లా పండినపైరుపైఁ బడియెను. ఆమడిని సాగుబడిచేసినవానికి

నీసంగతి యెట్లు తెలియును. వాఁడు కమేఱకు నాపైర సతండుఁగోసి నఱికియున్నవాఁడు. తేవు తెల్లవాఱికి నా ధాన్యము మఱియుఁగాని మూలంబున దివాణంబు చేరును. విధివశంబున రాజునకు నాబియ్యపన్నంబుఁ దినవలయు ను నిచ్చపుట్టును. రాజది సాపడునేని, దేహంబు వదలును. ఇదియ మొదటిగండము.

ఈ గండము తప్పునేని, మన సామంతరాజగు నుత్కలునకు మనరాజుతోడ బద్ధవైరంబుగలదు. అతండు పైకి విశ్వాసంబు గలవానివలెఁదోఁచు వాఁడే గాని, నిశ్చయంబుగ నతండాగర్భశత్రుఁడు. మనరాజు విక్రమాతిశయంబుల నెఱింగినవాఁడు గాన దండెత్తి సాహసింపకున్నవాఁడు. తంత్రంబునఁ గార్యంబును గొనసాగింపనగునని యెంచియున్నవాఁడు, ఆనీచుఁడు రత్నములు చెక్కిన బంగరుపెట్టెను గానుకగా బంపగలఁడు. అందుఁ గొనలంబునఁ జంపునట్టి స్వభావంబుగల యొకసాధనంబు నిమిడ్చియున్నవాఁడు ఆపెట్టె నవ్వాఱు తెఱుతురో వారలు హటాత్తునం జావఁగలరు. ఆపెట్టెను జూచినదే యందెట్టి విశేషంబులున్నవో కనుగొనవలయునని, మనరాజే యాపెట్టెను తెఱువంగలడు. అందునతఁడు చచ్చును. ఇదియే రెండవగండము.

ఇది దైవవశంబునఁ దీఱినయెడల, మఱియొక విపత్తు రాగలఁదు. తేపురాత్రి మనరాజును రాణియు, శయ్యా

గృహంబున దూగుటుయ్యెల పైఁ బరుండి నిద్రింతురు. అప్పు డర్ధరాత్రంబునకు నొకకృష్ణసర్పము, ఉయ్యెలగొలుసుల మార్గంబుగ దిగివచ్చి మనరాజును గఱువంగలదు. ఇదిమూడవది. ఇది తప్పునేని నతని కావలనెట్టియిక్కట్టును లేదు. ఈ మూడుగండంబు లెట్లు తప్పునాయని యేడ్చుచున్నదానను. ఇదియు నా రోదనంబునకుఁ గారణంబు, అనియె.

బోధాదిత్యుఁడది విన్నదే తెప్పున లేచి యాజగద్రక్షకి పాదంబుల పయింబడి

క॥ అమ్మా ! నినుఁ గొనియాడఁ ద
రమ్మా? మారాజునకును రక్షవుకమ్మా
కొమ్మా మానుతు లెల్లను
నిమ్మా యభయంబు మాకు నిభరాడ్గమనా॥

తల్లీ ! భక్తజనకల్పవల్లీ ! యీగండంబులం దప్పింప నీకృపగలుగు నేని నది యెంతపాటి? నీ దయారసంబును గొంతజిలుకుము మా రాజు సకలాపదలం డీఱి సుఖంబుండునని నీ నోటనుఁ బలుకుము. అన నాభద్రకాళి వత్సా, భయంబు నొందకుము. నీకోరినయట్ల జరుగును బొమ్ము జాగ్రతగ నుండుము. అని మందలించెను, బోధాదిత్యుండు సంతసించి విడిదిం జేరెను.

మఱు నాఁడుదయంబున లేచి కాలకృత్యంబులఁ దీర్చికొని రాజుసభకు వచ్చె. తాఁ జేయవలసిన కార్యంబుల

సన్నింటినిఁ జేయంజొచ్చె, అపుడు భద్రకాళి తనకుఁజెప్పి
యుండునటుల రాజునకు నజరుగా కాపుల యొద్దనుండి
ధాన్యంబువచ్చె, బోధాదిత్యుడు కాళికాదేవి కృపారసం
బునకుమెచ్చె. దైవగతి యెట్లున్నదోయని సంకోచించె.
కాళికాదేవి వరప్రసాదంబు ఆత్తవోవునే యని కొంత
ధైర్యంబు తెచ్చికొనియె రాజు ధాన్యంబును గన్నతోడనే
దీనిని దంచి నేటిదినము వండుమని సూపకారున కుత్తర
విచ్చెను. సూపకారుఁడు చిత్తమని రెండడుగులు పోగ
బోధాదిత్యుఁడు వాని వెనువెంటఁజని, నేటికి నీ ధాన్య
మును దంచివండకుము. నిత్యము వండుబియ్యమునే వంట
చేసి రాజునకిడుము. ఈ ధాన్యంబును భద్రపరచి యుం
డుము కావలసినపుడు నాకడకు దెమ్ము. అనిచెప్పె. సూప
కారుడు మంత్రి మాటల కచ్చెరువంది యిం దేదో రహ
స్యంబు గలదనియెంచి నిత్యమును వండుకొలుమనే వండి
యుంచెను. రాజు కొలువు చాలించి పగటి భోజనంబునకే
గెను. బోధాదిత్యుఁడు అతని వెంబడి బోయెను. రాజు
మంత్రిని భుజింపుమని నిర్బంధించెను. రాజుతోడ మం
త్రియు భుజింపగూర్చొని దెల్లవారిపంపిన ధాన్యపుటన్న
మిదియేయని రాజడుగకుండునటుల నేదోకొన్ని మాట
లంబ్రొద్దు జరిపించె. రాజేకలంకమును లేక భుజించిలేచె.
మంత్రి రాజుతో సరసాలాపంబులాడుచు నగరిమోసలకే
తెంచె. ఉత్కల దేశపురాజు నొద్దనుండి బహుమాన

ముల పెట్టెవచ్చెను. రాజు తెఱచెదనని ప్రయత్నించెను.
రాజునువలదని నివారించి లోనికింగొనిపోయె, అంతట
సేవకు నొకనింబిలిచి చెఱనున్న యొక నేరస్థుని దెప్పించి
వానికి రాజవేషంబు వేసి వానిసంపెను. వాడాపెట్టె
ముందుగూర్చొని యాపెట్టెను విడందీసెను అందుండి
యందఱు నదురుపట్లొక శబ్దంబుపుట్టి నదురు లెక్కలేని
బాణంబులెగిరె. ఆబాణంబుల దెబ్బలచే రాజవేష
ధారియు జుట్టునున్నవారును మడిసిరి. రాజునకు రెండు
గండంబులు దీరెగదాయని బోధాదిత్యుడు సంతసించెను.

రాజును బోధాదిత్యుఁడును గొలువు కూటంబునకు
నెప్పటియట్ల వచ్చి రాజ్యకార్యంబుల నప్రమత్తులై యుండి
కొలువు చాలించిరి. బోధాదిత్యుఁడు మాత్రము రాజును
విడువక తోడినీడవలెఁ గూడఁదిఱుగుచుండెను. రాజును
నిందుకుఁ గారణంబరసినవాఁడు గాఁడు. ఎప్పటియట్ల
రాజొక జాముగడచి భోజనంబునకేగెను. మంత్రియుఁ
దోడంజనియె. మంత్రిని భుజింపుమని రాజునుడినె.
అన్నంబువలదని మంత్రి బదులిడె. రాజునకు సందియంబు
దోచె కారణం బేముండునోయని యెన్నుచు నూఱకుం
డెనేగాని యడిగినవాడు కాడు. రాజుమాత్రము అన్నంబు
భుజించి కొంతసేపు ఇష్టగోష్టినుండి హంసతూలికా తల్పం
బునఁ బరుండె రాణియునతని యొద్దకే తెంచి పరుండెను.
బోధాదిత్యుడు వాకిటఁ గావలియుండె. రాజును రాణియు

నొవలేకుంగక నిద్రించుచుండిరి. రాత్రిరెండు జాముల య్యెను. కాళికాదేవి తనకుజెప్పిన సంగతి జ్ఞప్తికివచ్చెను. లోపలఁ దొంగిచూచెను. రాణి పరుండుతూగుటుయ్యెల గొలుసుల మార్గముగాఁ గృష్ణసర్పమొకటి దిగివచ్చుటం గాంచెను. దైవగతియిట్లుండును గదాయని చింతించెను. కత్తినిబెఱికి సర్పంబును రెండుతుండెములుచేసెను. నఱుకు నపుడా పాము నెత్తుటితో విషంబుగ్రక్కెను. అందొక బిందువు రాణి కుచంబులపయిం బడియెఁ. ఇందుల కితఁడేమి చేయును. దేవీ! యిదివఱకు నీకృపాకటాక్షంబున నిన్ని గండములు తప్పెను. రాజుగండము రాణికి సోకినటుల నున్నది. ఈగండమునుండి తప్పింప నీవ యాధారంబవు నీకన్న త్రాతలు నాకెవరునులేరు. ఈవిషబిందు విందుండ నిమ్మని విడిచితినేని దీన నీ రాణి మృతిజెందును. నాకు నుదాసీనదోషంబు సంప్రాప్తంబగు. కాదని తుడిచితినేని రాణివాస ద్రోహినిగా నన్నెంతురు. ఎవరెంచిన నేమి? ఇందు నాతల పోయినం బోవనిమ్ము. తల్లికుచంబులం దనయుఁడు దాకిన దోషంబేమిగలదు. అనిదృఢపఱచికొని రెండుగులుగ బోయి యామె స్తనంబులపై నుండెడి విషబిందువును వేల నెగజిమ్మి యావ్రేలినిగోసి యచటనేవేసి తిఱిగికొనెను నిద్రలోఁదనకుచంబు పైఁ జేయినిడిన వాడెవఁడోయని భయంబుచెంది లేచి యెవరక్కడయని యఱచెను. బోధాదిత్యుఁడూఱక పోవుట మర్యాద గాదని పోవు

చునే. తల్లీ! మఱియెవ్వరును లేరు. నీకుమారుఁడు బోధాదిత్యుఁడేయని చెప్పి తనయింటికింబోయెను.

"అమ్మా! నీతనయుఁడ బోధాదిత్యుఁడ" ననుమాట రాణిగారి చెవులంబడినదే యామెదేహంబు మఱచెను అంగములు వణకంజొచ్చెను. ఎక్కడలేని కోపంబు తన్నాశ్రయించెఁ. ఔరా! కాలమహిమయన నిట్టిదై యుండునో గొఱ్ఱెతోలు కప్పుకొన్నపులుల మందయం దిడనగునే? నానాటికి నొక్కొక గొఱ్ఱెగా దినక మఱియెట్లుండును. ఆమాయపులిని మందయందుజేర్చిన గొల్లనిదిగాక మఱి యెవరితప్పు? ఈరాజు తెల్లనిదంతయు పాలనియును నల్లనిదన్నియు నీళ్లనియు నుందువాడు. ఈపాటి వారెక్కడ? రాణివాసంబులెక్కడ? లోకంబున రాజులు మంత్రులం గలవారలుకారా? వారందఱు నిటుల రాణివాసంబుల మెలంగ నుత్తరవిచ్చిరే? ఇంత కొడిగట్టిన వీడు ఎంతటికి రాడు. ఔరా! బోధాదిత్యా నీవెంతటి పాపంబున కొడిగట్టితివిరా. పగలంతయు, తల్లీ! తల్లీ! యనిమాయవేషంబునం దిఱుగుచు నేఁటిరాత్రి యిటులం జేయనగునే? ఈ నీ చేష్టలంగని మెచ్చువారు గలరే? నీవిట్టిదవన్న నీతో పలుకనైనఁ బలుకుదునా? నిన్నిది వఱకు బిడ్డవనిభావించి యుంటిని గదరా? యని బహువిధంబులఁ దలపోసిపోసి యారని మనసులో నీ మాట రాజున కెఱింగింప కుండ రాదు. ఇట్టిద్రోహుల ముఖంబు గనఁ బాపంబువచ్చునని

మది నెంచెను. రాజునిద్రించుటను గాంచెను. దేవా! మేలు! మేలు! రాణివాసంబుల జరుగు నక్రమంబుల నిదానింపక యిటుల నిద్రించు వారు గలరే? యని యఱువ నతండు దిగ్గన మేలుకాంచి సంగతియేమని యడిగెను.

ఏమి సంగతియని చెప్పంగలను. ఇదివఱకు నీశ్వరకటాక్షంబునను భద్రకాళి కృపారస విశేషంబునను మనమిరువురము భార్యాభర్తలను వ్యవహారంబున నుంటిమి. ఇపుడు నడచిన కార్యంబు నేమందు? అదిమీకు సరియైన నాకును సరియే? నావిధిఫలమో? బ్రహ్మదేవుడు వ్రాసినవ్రాలో యేమనిచెప్పుదు. తాము ఒడలెఱుంగక నిద్రించుటను బరికించి నా స్తనంబుపైఁ జేయిడి నీ యనుగుమంత్రీ బోధాదిత్యుడు పోవుచుండెను. తాకిన వాడెవడో యని శంకించి యెవడురా యంటిని వాడు తనకార్యంబునకై భయంబు నొందక నాతో? అమ్మా ఎవరు లేరు నీకొడుకు బోధాదిత్యుడని చెప్పి నిలువకపోయెను. వాడటులఁ జేయుచు నపుడు వానిగోరు ఇదో నాటియున్నది చూడుము. వానికింత చులకనైతిమి. తప్పుచేసినవాడు తన పేరెఱింగించుట సెందైసం గంటిమే. మనుజుల చులకన నెఱింగియే యితరులు చరింతురు. అని చెప్పి స్తనంబును జూపెను. స్తనంబుపై గోటిగీత యుండుటను జూచిన మగవాడెవనికి కోపంబు రాకుండును. రాజునకు కోపంబు పట్టలేకుండె,

ఎట్టకేలకు సడంచుకొనియె. దేవీ! గడచినపనికై దుఃఖింపకుము. మనపురాకృతపాపఫలమువలన నిటులనైనదే గాని మఱి వేఱుగాదు. ఇదివఱకు బోధాదిత్యుని మనము బిడ్డవలెఁ గనుచుంటిమి. వాఁడును మనయెడలనట్టులే ప్రవర్తించుచుండెను. నేడుమాత్రము వానికట్టి బుద్ధిపొడముటకు మనకొఱనోముల ఫలమేగాని వేఱుగాదు. మంచిది కానిమ్ము అతడు మనయొద్దకు నొంటరియై రాలేదు. మిగిలిన మంత్రులు ముగ్గురున్నవారు. వారితో నీసంగతి చెప్పవము. వారేమి యందలింతురో కందము. తప్పుదేలిన వానిని చితవధ చేయకమానదు. ఇట్టి రాణివాస ద్రోహిని మన్నించిన రాజునకు నరకకూపంబులు స్వాంతంబులైయుండును. కొంతయూరడిల్లుము. అని యోదార్చెను.

వీరు మాటలాడుకొనుచుండు సమయంబున బోధచంద్రుండు నగరంతయు జుట్టిచూచుకొని రాజశయ్యాగృహంబునకు వచ్చెను. రాజు ఎవరక్కడ అని గొంతిచ్చెను. స్వామీ! నేనే బోధచంద్రుడను అని యతండు బదులిడె. రాజు నీవా బోధచంద్రా! లోనికి రమ్ము. ఇట గూర్చుండుము. ఇంతకు కొంతమును పాకసంగతి జరిగినది. అది యటుండనిమ్ము. మూరు నలువురు నాయొద్దకువచ్చి చేరినదిమొదలు ఇదివఱకు మిమ్ములను బిడ్డలనువలె జూచుచు నమ్మియుంటిని గదా? ఆనమ్మకంబు వమ్ముగునటుల బోధాదిత్యుడు నేటిరాత్రి రాణి నిద్రించుటంగని యామె స్తనంబులపై గోరునిలిపి జరిగెనట ఇట్టి యన్యాయమెందు జరుగును. స్తనంబుల నంటువాడెవఁడని పరి

కింప నెవఁడో పోవునట్లుండెనట. ఎవఁడని యడుగ బోధాదిత్యుఁడని తన్నెఱింగించికొని పోయెనట ఇట్టి గడిదొంగ నెందైనం గంటివే. తప్పుచేసినవాఁడు తన్నెఱింగించుకొనుటనువింటివే. నీస్నేహితుని చర్యకై నీవేమి చెప్పెదవు. అని రాజడిగె.

బోధచంద్రుఁడాసంగతిని విన్నతోడనే కొంతభ్రమాన్వడియె మేధావియగు బోధాదిత్యుఁడిట్టి పనికొడిగట్టునా? ముందు వెనుకలు మోహావార్తలు లేని స్త్రీస్తనంబుల నొక్కుటకు మంత్రి పుంగవుండు బేలయే? ఇందులకు గారణంబేదో యుండవలయు స్త్రీలు స్వాభావికంబుగ దుశ్చరిత్రంబు గలవారలు ఈశ్రోత్తమంత్రు లింత పరిచయంబుగలిగి యున్నవారు గదా. వీరికెటులనైనవిరోధంబు పెట్టి వేడుకచూడవలయునని యనుకొందురు. స్త్రీసామాన్యచరిత్ర మిట్టిదైయున్నను ఈరాజుగారి దేవి యట్టిదిగాదు మహామేధావి సత్యశీల దయారస ఆమె యూఱక చెప్పుచున్నదని చెప్పుట న్యాయంబుకాదు అని తలపోసి రాజా! బోధాదిత్యుఁడు మాకు మొన్న నేఁడు తెలిసినవాఁడు కాఁడు పసితనంబునుండి యతని నెఱుంగుదును ఇట్టి నీచకార్యంబుల కొడిగట్టఁడు నిప్పుతునుకను రత్నమని కొంగున ముడివేయు మూఢుఁడుంగాఁడు దీనినిందీఱ విచారింపుము. ఎవఁడో యొకముక్కిడి యీపనిఁ జేసినవాఁడని యన్నది నమ్మఁదగినదియు. మహాపండితుండగు నితండు చేసెననిన నమ్మువారెవరు? రాజా! అతండు చేసినవాఁడు కాఁడు. రాణిగారూరక నిందమోపుచున్నవారని చెప్పవచ్చి

న వాఁడఁగాను. ఆమెయుముమ్ములబిడ్డలవలె నిదివఱకుజూచుచుండెననుట నిర్వివాదాంశము. అట్టిమహాతల్లి యిపుడు మాపై నిందమోపునా? ఎన్నటికి మోపదు. ఇదిముమ్మాటికి సత్యము. ఇటుజరిగినందులకుఁ గారణంబేమియో యుండవలయును. కారణంబులేక కార్యమొక్కటియు జరుగదు. తీఱవిచారింపక యెట్టిపనియుఁ జేయరాదు. అటుల జేసినయెడల పశ్చాత్తాపముఁ బొందవలసివచ్చును. ఇందులకొక్క పూర్వేతిహాసంబు గలదు. విననిచ్చగింపుదురేని నెఱింగించెద ననియె. రాజునకు రాణియు నట్లులన యెఱింగింపుమన నతండిట్లు సెప్పందొడంగె.

రాజోత్తమా! పూర్వకాలంబున సుగ్రీవుండను నొకబోయకలఁడు. వాఁడు రాజునకు నొక యపరాధంబు సేసె వానిని గొఱత వేయునట్లు రాజుత్తరవిచ్చెను. తన్నుఁ జంపంగలఁడని బోయభయపడి తన్నుఁ జంపకమానిన 1500 వరహాల నిచ్చునట్లు చెప్పుకొనెను. రాజువానిని మరణదండనముండి తప్పించు వరహాలఁ దెచ్చియిమ్మని విడుదల జేసెను బోయ తనయింటికివచ్చెను. ఇంటనుండు సామానులనన్నింటిని విక్రయింప వేయివరహాలు మాత్రము చిక్కెను కడమ యేనూటి కతఁ డెందుపోవును. దీనికై యేమిచేయునగునాయని యోచించె అతనికి నొకయుక్తి హఠాత్తుగ దోచెను మనతో లావాదేవిజరిపించు కుబేరసెట్టి యున్నవాఁడుగదా. అతనికి నాపెంపుడు కుక్కపై మక్కువకలదు. నాకుక్కనతనికి కుదువయుంచి 500 వరహాలబడయరాదా? యనియెంచెను. కుక్కను దోడుకొని

సెట్టికడకు వచ్చెను. సెట్టిగారూ! దివాణంబునకు 1500 వరహాలు కట్టవలయును. అందు 1000 మాత్రము సేకరమైనది. మిగత 500కి నాకుక్కను నీడుగానుంచెద. నాకుక్కనుంచుకొని 500 వరహాలిమ్ము. వడ్డిమొదలిచ్చి నాకుక్కను నేవిడిపించుకొని పోయెద. బోయలకు కుక్కలు ప్రాణసమానంబులని యెఱుంగుదువు గదా. నీపైకమునకెట్టి భయంబునులేదు అనిగట్టిమాట యిచ్చెను. సెట్టియు వీనికుక్కపై గన్నువేసిన వాడగుటచే నట్టులనకానిమ్మని 500 వరహాలనెంచి యిచ్చెను. బోయ వరహాల మూటగట్టుకొని కుక్కనుజూచి ఓగ్రామసింహమా! నీవీసెట్టికడనుండుము. ఇపుడు సెట్టియొద్ద నప్పు పుచ్చుకొన్న రూపాయలను సేకరించికొని మఱలవచ్చి నిన్నువిడిపించికొని పోయెద. అదివఱకు నితని యానతికిలోబడి యుండుము. అని దానికి బుద్ధిచెప్పి సెట్టిగారూ! ఈకుక్కనతి జాగ్రతగా జూచుకొమ్ము. నేబోయివచ్చెదనని సెలవు పుచ్చుకొని తన దారింబోయెను.

పిదపఁ గుబేరుం డనునాసెట్టి దేశాంతరముపోయి వ్యాపారము చేయవలయు ననుతలంపు గొన్నవాఁడాయెను. అంతఁ గుక్కనుబిలిచి ఓగ్రామసింహమా! నేను దేశాంతరమునుండి వచ్చువఱకు జాగ్రతగా నింటిని కనిపెట్టుకొని యుండుము. దొంగలెవరయినవచ్చెదరు భద్రముసుమ్ము. అని కట్టడిచేసెను, భార్యనుబిలిచి ఓసీ! నేను వ్యాపారార్థమై దేశాంతరంబున కేగెదను. దినము

ముప్పూటతప్పక పాలన్నము దీనికిచ్చుచుండుము, అని కట్టడిచేసి కుక్కనుభార్య కప్పగించి పయనమయ్యెను.

ఈకుబేరుసెట్టి యిల్లాలికి నొకమిండగీఁడు చాలకాలమునుండియుండెను. వాడీయిల్లాలితో తనమనసుదీర రమించినవాఁడు కాఁడు. ఇదియు వానితో దనివితీఱననుభవించినది కాదు. తనపురుషుఁడు దేశాంతరగమనుఁడగుట వారికి నానందం బగుకాల మయ్యెను. జారశిఖామణికి జారిణి సందేశ మంపెను వానకై కాచియుండిన చాతకము వానరాకకై యానందమయమైనటుల వాని డెందంబు నానందమగ్నంబయ్యె. సెట్టిసాని పన్నీటజలకమాడి తిలకంబుదిద్ది భూషణంబు లలంకరించుకొని ఫలాహారంబులనుంచుకొని విటకాని యాగమనంబునకై యెదురుచూచు చుండెను. చోరనాయకుఁ డింటిగుమ్మమున కేతెంచెను. కుక్క వానిం గన్నదే యెగిరి వానిబీజంబుల గొఱికి పడద్రోసెను. వాడు యమసదనంబున కేగెను. సెట్టియూపెకాళ్లు సేతులు గడగడ వణకంజొచ్చె. ఎవ్వరైన నీసంగతిని వినిరేని నేమవునోయని భయంబుజెందె. కడకు మనంబు నొకవిధంబుగా దిటవుచేసికొని తనపెరటిలోఁ బల్లంబు త్రవ్వి విటకానిం బూడ్చెను. తనయభాగ్యంబునకై విధినిదూరుచు నారాత్రియెట్లో వేగించెను. తెల్లవాఱగనే యీకుక్క వలనఁగదా మనముద్దులసంగడీఁడు పెద్దనిద్దుర వోయెనని కంటుగలిగినను మగనిభయంబున నేదియు జేయ తెగించినదికాదు. అదిమొదలువండుకొని కడుపాఱదానుమాత్రము తినును. కుక్కకొకమెతుకైన విదల్పినదికాదు. వేట

కుక్క కష్టంబులకోర్చినది యగుటచేత నిరుగుపొరుగు వారియిండ్ల పుల్లెలనాకుచు నెట్లోయొకయట్లు తనకడుపు నింపుకొనుచు నింటికి కావలియుండెను

కుబేరసెట్టి దేశాంతరముపోయి మితిలేని ద్రవ్యము సంపాదించుకొని రెండునెలలుతాళి యింటికి వచ్చెను. కుక్క సెట్టిని గన్నదే కాళ్లను జుట్టి జుట్టివచ్చుచు కుంయి కుంయిఅని కూయుచు పెరటికై పోవుచుండెను. సెట్టి కుక్కయింగితంబు నెఱుంగక దానివెంట పెరటికిపోయెను అది సెట్టినిజూచి మొఱుగుచునేలద్రవ్వనారంభించెను. సెట్టి యదిచేయు కార్యంబునకై యచ్చెరువొందుచు నేదో కారణం బుండవలయునని త్రవ్వి చూచెను. అందొకడు పాతిపెట్టబడి యుండెను. కుక్కవానిం గొఱికి చంపిన కావుంజూపె కుక్కబుద్ధికై సంతసించి భార్యనుబిలిచి యిది యేమనియడిగె. సెట్టియాపె యేమనును? ఏమిచెప్పుటకును నోరురాదయ్యెను సెట్టికి కోపము నినుమడించె. కోపంబు శాంతంబుసేసికొని నీవిట్టి నడతగలదానవని కలనైన దలచినవాఁడఁగాను. ఓసీ! పాతకీ! నీవు పెద్దలంజవై యుండియు పతివ్రతవలె మెలంగుచుంటివికదే నీతోడి చెలిమి పాపచెలిమియ యగును. నిన్నింక కాసునకైన నమ్మంజనదు. తలగడక్రింది పామవైతివి. నిన్ను గండలు గండలుగఁగోసి కాకులకు వేసినందీఱదు. అయిననీవంగన యగుటంజేసినిన్నేమియుం జేయంజాల. నాముందఱనికపై నిలువకుము నీయిచ్చవచ్చినచోటికిఁబొమ్ము అనిగొంతు పట్టి సెట్టి వీధికిం ద్రోసెను.

సెట్టి యింటిలోనికేగెను. తనకై యమర్చియుంచిన యన్నపానంబులంగాంచెను అన్నంబును ఫలాహారంబులు పాలు నొకటిగాబోసి పిసికి యొకయాకు వేసి యందు దానినిడి కుక్కముందరపెట్టెను కుక్కయిదివఱ కట్టిమేతను రెండునెలలుజూడనిది యగుటచేత తోకనాడించుచు కడుపాఱ దినెను సెట్టి కుక్కను జూచి గ్రామసింహమా! నీవు నాకుమహోపకారంబు జేసితివి. నీకు ప్రత్యుపకృతి జేయ నేనెంతటివాడను అయినను నీకు నాయెడంగల కృతజ్ఞతా సూచకమునకై నీసేవకతాభారంబును నిదిమొదలు విడుదలం జేసెద. నీయజమాను కడకుం బొమ్ము. అని మంజలించెను. కుక్క తనదాస్యనివృత్తికిని పూర్వయజమానుని జూడంగలిగెఁగదాయనియుసంతసించి తనయూరి దారిం బట్టి పోయె.

వేటకాడు సొమ్మును సేకరించుకొని సెట్టికై పడిన యప్పును దీర్చి కుక్కను విడిపించుకొను నుద్దేశముతో వచ్చుచుండెను. కుక్క యెదురుపడెను. వేటకాడు మ్రాన్పడినిలిచె ఇట్టి నెనరులేని జంతువు నెందైనం గంటిమా యని మనంబున నెంచెను. కుక్క నుద్దేశించి ఓసీ? నెనరులేని గాడిదా! నన్ను జూడకున్న నీకేమయ్యె. అప్పుల వారికి నప్పు దీర్చినంగదా నీవు నాకడకు రావలయు అంతకుమునుపే యాసెట్టికంట దుమ్ము కొట్టి నాకపకీర్తిని నొడిగట్టి యిట్లొకపెట్టునఁబరువెత్తిరాన్యాయమేయని చేతి కరవాలంబు దీసి యొక్క పెట్టున నరికెను. వేటకాడట నుండి కదలి సెట్టికడకు వచ్చి సెట్టిగారూ! మీకడ

నాకుక్కను దాకట్టుపెట్టి కొనిపోయిన రూపాయ లివి. మిమ్ము మోసగించి కుక్క నా కడకు వచ్చుట నొక తప్పుగాఁ బట్టకుము. వేటకాడనైనను నోటిమాట మార్పజాల. నుడువు లబద్ధమైన యెడ నోటికి గుద్దకు బేధమున్నదా? యను నార్యోక్తి నేనెఱుంగనిది కాదు. నిన్ను విడ నాడివచ్చిన కుక్కను నీకత్తికి బలియిచ్చితి అట్టి కుక్కయుండిన నేమి. లేకున్న నేమి. యనియె

సెట్టి యామాట లాలకించినదే శివశివా యెట్టి యమంగళము వింటిని. ఓరీ! నీజాతికి దగినబుద్ధి నీకుండక మఱి యెట్లుండురా? ముందు వెనుకలు యోచింపక కుక్కను గత్తివాత వేయుదురా? ఇక నేమి చేయుదురా? అది చేసిన పరమోపకారంబు నెటుల మఱయుదురా? ఓరీ! మొక్కలీడా! పలవా! తులువా! ఆకుక్క నీకు జేసిన నేరమేమిటిరా? నన్నే యది యేమఱించి వచ్చినదేయని యనుకొందము. దాని మాకడకు గొనివచ్చి నన్ను విచారించి నామాట వినినపైని దానికి దూషణమో భూషణమో సేయ మేలుగాని యిటులఁ జేయువా రెవరురా? గొడ్డీనిన దనిన కొట్టమున గట్టి వేయ మన్నట్లున్నది. మేలు మేలు దాని నాయింట నేనూరికి బోవునపుడు కావలియుంచితిని నాయిల్లాలు చెడిపెయై యెవనినో యొకని తనయింటికి రప్పించుకొనియె. వాని నాజారుని జంపి నాకుయశంబు దెచ్చినది యీ కుక్క ఇది చేసిన మహోపకృతికై దాని ఋణవిముక్తం జేసితిని మెడ నున్న చీటినైన జూడక యిటులఁ జేయనగునా? నీజాతిబుద్ధి నిందుఁ దేటపఱచితివి.

అని కసరుకొనెను. బోయవాని చెవి నామాట పడినదే యిట్టి మానప్రదాత యగుకుక్క పోయిన వెనుక నున ప్రాణంబు లేంటికని మనసురోసి చేతనున్న ఖడ్గముచేఁ దన తలఁ దెగనేసికొని మరణించె. ఈ యాగడంబును జూచుచుండిన సెట్టి ఆహా! బోయ నేమో నిందింప బోతిని. నాతప్పు నాకు దెలియక పోయెనుగా. కుక్కను యజమానుఁడు రాకముంద యేల విడిచితిని విడువకున్న నింత వచ్చునే? ఎందును బదరుట కారాదని పెద్దలందురు. ముందు వెనుకలు చూడక ప్రవర్తించువారి కిట్టి గతులుగాక మఱి వేఱేమున్నది. అని యంగలార్చి యాకత్తితోఁ దా నేసికొని మరణించెను. ఇది యంతయు జూచుచుండిన సెట్టిసాని యిది యంతయు నావలననే గదా జరిగెను. నేను జారపురుషుని బొందఁ బ్రయత్నించినది చాలును. ఆపాపము ముగ్గురను కడతేర్చి వేసినది. పాపినైన నన్ను మరణపర్యంతము దుఃఖింప వదలినది కాబోలు ఆగోడు నాకేల? సర్వమునకు గారణ భూతురాలనైన నేనుగదా ముందు చావవలయును అని పలవించి, యాకత్తిపైఁ బడి మరణించెను. రాజోత్తమా చూచితిరా? ముందు వెనుకలు చూడక యొక కార్యంబును జేయుటచే నెందఱు మరణించిరో. చక్కగా విమర్శించి చేయుటచే మనకు వచ్చు నష్టమెయ్యది? విమర్శింపక చేయుటచే వచ్చు లాభమెయ్యది?

అదియునుంగాక యిందుల కనుగుణంబుగ మఱియొక దృష్టాంతంబుగలదు. నావధానమతి వినుము. ఒక మేక యడవిలో మేయుచు దప్పిగొని యెందును జలంబుగానక పరితపించుచు దైవవశంబున నొకలోతు బావిని జూచి తోడనే యందులో దుమికి తనివి దీర నీళ్లు ద్రావెను. దాహంబు తీరినదే పైకి వచ్చుట యెట్లని నలుప్రక్కలు చూచెను. ఎందును తగిన దారి కనరాదు. ఏమిచేయును? ఈ యోచన దిగకముందే యుండిన బాగుగనుండునే కాని వెనుక చింతించుటచే ప్రయోజనంబేమి? ఎదియును గానము అది యామరణాంత మందులోనే పరితపింప వలసి వచ్చెను. కనుక మన మేకార్యంబునకు దొరకొన్నను మునుముంద సాధకబాధకంబుల విమర్శించి మఱిచేయవలయును. లేకున్న నేనిపుడు చెప్పినకథలయందు జరిగిన మాదిరినే జరుగును. ఇందులకు సందియంబులేదు. రాజోత్తమా! యీనావాటము మంత్రి పక్షమునుగాదు. రెండవ మంత్రినైన నన్ను మంత్రంబు లడుగ జెప్పవలసిన క్రమప్రకార మిది. నాబుద్ధికెంత గోచరమయ్యె నంత నెఱింగించిన వాడ. తాము సర్వజ్ఞశేఖరులరు. నామాటలందలి యుక్తాయుక్తముల విమర్శించి యేది యుక్తమో యది యాచరింపుడు. ఏది యయుక్తమో యది విడువుడు. దాన నాకు నెట్టి మోదమును ఖేదమును లేదు. మంత్రుల మాటల నన్నింటిని రాజు వినవలయు నను మతంబు నాయదికాదు. రాజునకు మాత్రము యోచనలు లేవా? మంత్రులకు మాత్రమే యోచనలుకలవా? అట్టు

లను లేదు. మఱి యిట్టులను లేదు. ఒకరి యోచన కన్న పలువురి యోచనలు మిన్నయనియే యొకరి నొకర డిగికొనుట. నే జెప్పిన మాట వినలేదుగా యని మంత్రియు మనకు నేఱుగా మాటలాడక వేఱు విధంబున మాటలాడెడి నంచు రాజును దలువరాదు. ఇచ్చకంబులచే కొంపలు మునుగును. ఎదుట వారివారికి దగిన మాటల జెప్పుచు సర్వసంగ పరిత్యాగివలెఁ బైకి నటింపుచు విషపుచ్ఛమై ప్రవర్తించుట కన్న మరణంబు మేలు. అని యుపన్యసింప రాజంతయు విని నిట్టూర్పు నిగుడించి మంత్రివరా! మేలు మేలు. నీమాటలు సాధువులే. అయినను యోచింతమనియె. మంత్రి చిత్తమని రాజునొద్ద సెలవంది తన విడిది కేగెను.

అంత మూడవజామునకు బోధాకరుఁ డేతెంచె రాజు ఎవరని హెచ్చరించెను. బోధాకరుఁడని తెలియపఱచుకొనెను బోధాకరా! నీవా యిటురమ్ము కూర్చొమ్ము నాకొకసంశయంబు పొడమియున్నది. మీతో యోచింపకగాని యాసంశయంబు తెగదని నీకెఱింగింప నుద్యోగించితి. పరాకులేక చక్కగావిని కర్తవ్య ముపదేశింపుము. నాచిత్తమిపుడు తామరపాకుమీది నీళ్లవలె నుండుటచే నిది యిత్థమని స్థాపింప నర్హుండఁ గాను. మంత్రివరా! మీరు నలువురు మంత్రిస్థానమున బ్రవేశించినది మొదలు మీకుఁ జొరరాని చోట్లు లేవుగదా. మీపై నాకు ననుమానముండిన యెడల మిమ్ముల నటుల విడతునా! అది యటుండనిమ్ము. నేటికి బోధాదిత్యుడు తొలిజాము కడ

పట నిటవచ్చి రాణిగారి స్తనంబుపై చేయివేసెనట గోటికాటుపడి యున్నది. రాణి మేల్కని హెచ్చరింప నటు నిలువక తన్నెఱింగించి పోయెనట. ఈవింతను వింటివే. యీన బోధాకరుఁడు బ్రహ్మవాడియె. ఏమీ! కాల విపరీతము తనకు స్త్రీలు కావలయునన్న దొఱకకుండిరా? ఉండి యుండి తల్లిపై నాసగొనుట కంటిమా వింటిమా ఇట్టి యన్యాయంబుల నొడిగట్టదా నేమి మందుఁడా? చదువు కొన్నవాఁడు గాఁడా? కామంబునకుఁ గన్నెక్కడిది? చదువెంతవఱకు సరివచ్చును? తన బుద్ధి తన కున్నంతవఱకే. మహర్షులే స్త్రీలకుఁ దప్పిరన నితరుల జెప్పవలసిన దేమున్నది. ఛీ ఛీ యిదియేటి మాట? మందపక్షమున నిట్టి యోచనలు రావలయును. చదివిన వాఁడు చదివినవాడే. మందుఁడు మందుఁడే రాణిగారిపై చేయి యుంచెనని యనుకొందము. రాణి మేల్కొని హెచ్చరించెను బో! యేల యతడు గొంతిచ్చును. గొంతిచ్చి గొంతిచ్చు వాఁడు కలఁడా? మందుడైన నిటులం జేయునా? ఇందులకే దో కారణంబుండి తీరవలయును. అని తనలోఁదాను యోచించుకొనుచుండ రాజు బోధాకరా నింద్రించెదవా యేమి. చేనడిగిన మాటకు జవాబు రాకుండుటకు గతంబెయ్యది? బోధాదిత్యుని నడవడికై యేమనెదవు అని వేగరించెను.

బోధానందుఁడు యోచనలనుండి తిఱిగి రాజోత్తమా! తమవాక్యంబులను విన్నవెనుక మాకు నిద్ర యెక్కడిది. మాలో నొక్కఁడు, అందును బెద్దవాఁడు ఇట్టి దుష్కృత్యమున కొడిగట్టె నన్న మేము నందుజేరిన వారమేగదా. ఈసమాచారము చక్కఁగా విమర్శింపక యొకపనియు నొకమాటయు జేయనాడరాదు బోధాదిత్యుఁడు గాక మఱి యెవ్వరైనను జేసియుండిన నేదోమాయను మనస్సున నిడి చేసెనని యనుకొనవచ్చును అతని చరిత్రంబులు మాకే గాక మీకు నిదివఱకే బోధపడియుండును. నేను వేఱుగా జెప్ప నక్కఱలేదు. ఇందు ననుమానింపవలసిన భాగ మొకటి యున్నది నేను నిష్పక్షపాతముగ వక్కాణించుటచే నెవరికి నిందుకోపంబునకుఁ బ్రసక్తిలేదు. రాజోత్తమా! ఈనామాట వినుడు. రాణిగారు హెచ్చరించినపుడు తానేల గొంతిచ్చెను. మందుఁడైన జేయునే? తా గొంతియ్యకున్న రాణిగారికీకార్యంబు చేసినవాఁడు వీడని తెలియునా? ఈపని మందునికిని దెలియునే. సకలోపాయంబుల సాంగంబుగా నెఱింగిన ప్రధమ మంత్రికేల తెలియకుండును? రాణిగారు నిద్రించుచుండినందుననామైకంబున నటులఁగా నెంచెనని యనుకొందమన్నను స్తనంబులపైఁ గాటు ప్రత్యక్షమైయున్నది. ఒకవేళ నిద్రలో దనగోరే తనకు దగిలియుండరాదా? అటులున్న మంత్రికి నాకాలంబున రాణియొద్ద నేమిపని? వచ్చెనుబో. ఎవరక్కఁడ యనునపుడు తాను నేరముచేసినవాఁడుకాడుగనుక నటనేల నిలువక జరుగవలయు. దీనింబట్టి రాజోత్తమా!

బోధాదిత్యుఁడు ఆ ఋషు లలవిచ్చినకార్యంబు చేసినవాఁడే చేసియు గొంతిప్పుటచేత నదిదుర్మార్గంబున జేరదు. ఇందు లకేదోయొక హితకార్యం బుండవలయు. దీని నాఱితీఱ విచారించి చేయుటయే పరమధర్మము. ఇంటి దీపమని ముద్దుపెట్టుకొనువా రెవరు? న్యాయంబున కెవ్వరైననేమి? అపరాధంబు చేసినవా రెవ్వరైనను దండ్యులే. మీరుదీనిని నుదాసీనంబుగావిడువక విచారించియిచ్చవచ్చినట్లు శిక్షింపుఁడు. అటుగాక యూఱక శిక్షించినయెడల, తాము పెంచిన ముంగిసనుజంపి పశ్చాత్తాపము చెందిన వృద్ధ బ్రాహ్మణ దంపతులవలె మనమును జింతింపవలసివచ్చును. స్వామీ! కృపాభూమీ! మీకుగలకోపంబు నణఁగం ద్రొక్కి విచారించి పిదప నాకోపంబును బ్రయోగింపుఁడు. ఇదివఱకు నణఁగద్రొక్కఁబడియుండిన కోపము తాన చివాలునలేచి దండ్యుని గాల్పగలదు. అణఁగ ద్రొక్కఁబడని కోపమేదియు జేయుంజాలదు. అనివిన్నవించె. రాజు బోధానందా వృద్ధబ్రాహ్మణ దంపతులకథ వినవలచెదను. జెప్పుమన నతండిట్లనియె. రాజునురాణియును నూఁకొనుచుండిరి.

దక్షిణదేశంబున మాయూరం బనుపురవరం బొండు గలదు. అందు దధీచి యనునొకబ్రాహ్మణుఁడు వేదాధ్యయనసంపన్నుఁడు వినయవివేక ధుర్యుం డొక్కఁడుండును. అతనికిఁ దోడునీడ యననొప్పిన గృహిణి ధర్మవేదినియును నదిగలదు. ఆపె పాతిప్రత్యశీలంబులఁ జదువ నాదిశేషున కైనఁ దరంబుగాదన నితరులం దడవనేల? వారిరువ్వురుసత్యశీలురై ప్రవర్తించుచున్నను బూర్వజన్మదుష్కర్మ మహి

మంబున సంతానంబు సున్నయయ్యె. ఉంఛవృత్తియే వృత్తిగాఁగలవారయ్యును, పితౄణంబు దీర్చుటకుఁ బుత్రుఁ డొక్కఁడు లేకపోయె గదాయని చింతింతురు. ఎవ్వరైన నేమి? బిడ్డలులేని యిల్లు నిల్లే? వారికెంతయుండిన ఫలం బేమి? అది యానందప్రదమై యుండునే? అట్లగుటం జేసి జపతపవ్రతంబులచే సంతానంబుపొంద నిశ్చయించి భగవంతుపై భారంబువేసి సాంగంబుగా నెఱవేర్చిరి. కర్మ బలీయమై యుండునపుడు జపతపవ్రతంబు లేమి చేయం గలవు. వీరికి నొడలనున్న సత్తువ తఱిగెనేకాని బిడ్డపుట్టినదికాదు. వారందువలన మిగుల విసిగి, జపతపాదులచేఁ బ్రయోజనంబు లేదని విడిచిరి. తమ మక్కువయేదో యొక విధంబుగఁ దీర్చుకొననిశ్చయించి యొక ముంగిసను బెంచుకొనిరి. వా రాముంగిసను గడుపునఁబుట్టిన బిడ్డవలె భావించుచు దానితో నాడుచు బాడుచుందురు.

అత్తఱి నొక పున్నమదినంబున దంపతులు పండు వెన్నెలయందు బరుండి ముంగిసతో నాడుకొనుచుండిరి. ముంగిస వారిపై కెక్కి ముద్దిచ్చును ఒకరియొద్దనుండి మఱియొకరిపైకి దుముకును. చేతులుతట్టి వికవిక నగ తోక తూకుకొని ఱివ్వుఱివ్వున బఱువులిడును. రారమ్మని పిలువ నొక్కఁటేఁగంతునవచ్చి పై కెక్కును. ఈచేష్టలంగని వారలు మిగుల సంతసంబున వికవికనగుదురు. దైవవశంబున నపుడు పార్వతీపరమేశ్వరు లాకాశమార్గంబునఁ జనుచుండిరి. పార్వతి బ్రాహ్మణదంపతులు ముంగిసతో నాడుకొనుచుంటను జూచెను. ఆమెకుఁ గరుణ యుదయమయ్యెను.

బునఁ గృష్ణసర్పంబొక్కటి యుయ్యెలగొలుసుల మార్గంబుగా దిగి వచ్చుచుండెను ముంగిస దానింగని బిడ్డకు హానిచేయునను తలంపున నొక యెగురెగిరి కృష్ణసర్పంబును బట్టికొని ఖండ ఖండములుగా తెగగొఱికి చంపెను ముంగిస యాసంగతిని దన తల్లికి జూపవలయునను నాసతో బ్రాహ్మణియుండు మళ్లకై యేగెను. బ్రాహ్మణి నెత్తురు మొగంబుతో వచ్చు ముంగిసంగని తనగన్న బిడ్డనికి నిది యపాయంబు కలిగించి వచ్చుచున్నదని భావించెను. గుండెలు బ్రద్ధలయ్యెను. క్రూరజంతువుల సాకుటవలన ఫలంబిది యని విధిందూరెను. డగ్గఱించిన ముంగిసను కొడవలితో నొకటివేసెను అది రెండుతునకలై పడియె. బిడ్డయేమైనదని యెఱుంగుటకై యింటికివచ్చెను. బిడ్డ యాయుయ్యాలలో నిదివఱకే మేలుకని యాడుకొనుచుండెను. ఉయ్యేలకడ పాముతునకలు పడియుండెను. ముంగిస చేసివచ్చినపని బ్రాహ్మణి కపుడు తెలిసెను. ఱొమ్ముల మోదికొనెను ఇదివఱకు నల్లారుముద్దుగా బెంచిన ముంగిసను జంపినందులకై తన్నుదా నిందించుకొనెను. అయ్యో యికనేమిచేయుదు. ఈ నాదుండగంబువలని నాదుఃఖంబు నెటుమాయుదు. ముంగిసకై నెట నికగోయుదు. నాముద్దుల కుఱ్ఱా! నీవు మాకు బిడ్డయాసను దీర్ప మొదట వచ్చితివని యోచింపక యీపాడు బిడ్డనికై నిన్ను జంపితిని గదరా. నీవు పోయిన వెనుక వీడును మాకుఁ బ్రయోజనంబేమి? ఓరీఖలా! నీవలన నాపెద్దబిడ్డచచ్చె గదరాయని మునువెనుకలు చూడక యాబిడ్డనింగూడ కొడఱంట నఱి

కెను. ఆగోడును జూడంజాలక బ్రాహ్మణియు బెద్ద నిద్దుర వోయెను. కొంతసేపటికి బ్రాహ్మణుండు ఇంటికి గొలుచుతో వచ్చెను. తానెచటికి బోయి వచ్చినను నెదురుగా వచ్చెడి ముంగిస కంటబడదయ్యె. ముంగిస యెటబోయినదో యేమైనదోయను ననుమానంబు పుట్టె అనుమానంబుతోడ దుఃఖంబును వెలివచ్చెను. ఇటులఁ దల్లడిల్లెడి మనంబుతో నింటికివచ్చి యిల్లాలును బిడ్డయు వారికడ కృష్ణసర్పమును జచ్చి పీనుగు పెంటలై పడియుండుటం జూచి యందులకు గారణం బెఱుంగజాలక తానును మరణించెను.

రాజోత్తమా! బ్రాహ్మణి చరిత్రంబు వింటిరిగదా ఆమె యవసరపడక యింటికి వచ్చినయెడల నన్నియు ననుకూలంబులై యుండునుగదా అట్లుకాక ముందు మిగిలి పనిం జేయుటవలన నింతటికి నిందఱి మరణంబులకయ్యెను. తేడా! మీరుముందుమించి కార్యంబుచేయుటచే బ్రయోజనంబుండదు. చేసినను పై బ్రాహ్మణ సమాచారంబు వలెనే యగును. రాజనందనా! చెవులకు నింపగు వాక్యంబులు సత్యంబులని యెన్నకుము ఇంపగు వాక్యంబులప్పటికి బాగైయున్నను వెనుకటికి ముప్పు దెచ్చును. వానికే ప్రియ వాక్యంబులందురు. లోకంబున నందఱును ప్రియవాక్యంబులాడుదురు. మొదట వెగటును బుట్టించు మాటలను జెప్పుటకు నెవరికేమి? ఎవ్వరును ఎప్పటికెయ్యది ప్రస్తుత మప్పటి కామాటలాడి యన్యులమనముల్ నొప్పింపక తానొవ్వక తప్పించుక తిఱుగువారలే కాని

మొదటివాని సుఖాసుఖంబుల యోచించి చెప్పవారు గారు అందఱు నట్టివారలై యుండ నీవుమాత్రము వారి కన్న నధికంబె యని తలంతువేని వినుడు. స్వామీ! మీకు హితంబులు చెప్పనటుల వచ్చువారలు తమ యాశ్రితకోటిం జేరిన వారలుగారు. కావున మీకు నెగ్గో లగ్గో వారికేమి? ఇదిగాక చక్కగా యోచింపుడు మీరు సర్వజ్ఞమూర్తులు. మీకు నేజెప్పవలసిన దేమున్నది. ఇకతమ చిత్తము మా భాగ్యమనియె. రాజు సరి! యోచించి చెప్పెదననియె బోధానందుఁ డనిపించుకొని తన విడిదికేగెను.

అంతట నాలవజామునకుఁ దన వరుస మేరకు బోధభూషణుఁడు రాజు పడకటింటికిఁ బ్రదక్షిణంబుగాఁ బోవుచుండెను. రాజప్పుడు కలిగిన కాలిచప్పుడును గ్రహించి యెవ రక్కడ యని హెచ్చరించెను. దేవా నేనే బోధభూషణుండనని బదులిచ్చెను. అంతట రాజు బోధభూషణా! నీవా! యిటురమ్ము. కూర్చొమ్ము నేను జరిగిన వింతను నీకుఁ జెప్పెదను. నేటిరాత్రి మొదటి జామున బోధాదిత్యుఁ డిటవచ్చి రాణిగారి స్తనంబులపై గాయంబు చేసి తన్నెచ్చరించుకొని పోయెనట. ఇంతటి గుండెదిటవుం గల వానిం జూచితివే యని చెప్పెను.

అదివిని బోధభూషణుఁడు స్వామీ! మీరు బోధాదిత్యుని గుణంబు లెఱుంగని వారుకారు. నేను నెఱుంగని వాఁడఁగాను. అతండు మిమ్ములఁ గంటికి ఱెప్పవలెఁ గాచియుండువాఁడు. మీ కాపదవచ్చినఁ దనకు వచ్చినటులఁ దలంచువాఁడు. ఇట్టి డిట్టిపని కొడిగట్టెనన్న వింత

యగుచున్నది. అదియునుంగాక రాణిగారి మాటల నమ్మరాదని నామతంబుకాదు. అదియును నిజమైయుండును కనుక మీరిపుడానతిచ్చిన యీ దుష్కార్యము బోధాదిత్యునివలననైయె యుండవలయును అయిన నట్టి కార్యము దుష్టబుద్ధితోఁ జేసి యుండడని నేను నొక్కి వక్కాణింపగలను. అదియేల యెటులఁ జేసెనన నది యతని కొక్కనికిఁ దప్పనితరుల కెటులఁ దెలియును. కార్యంబులన్నియును సమాన ధర్మంబుగలదియై యుండునుగాని భావంబులట్లుండవు. కార్యంబులం గన భావంబు లెఱుంగఁబూనుట భ్రాంతి కార్యంబ కాని వేఱుగాదు. ఇందులకొక్క నిదర్శనంబు సెప్పెద నాలింపుము. వీధిలో నొకమూట యుండెనని యనుకొందము దానిని నెవడోయొక తెరువరి యెత్తుకొని పోవుచుండుటను మూటకు సొంతగాడు చూచిన పక్షమున వానిని దొంగయనుటకు వెనుదీయునా? అప్పుడే దొంగ దొంగ యని యల్లరిచేసి గుంపుగూర్చి కొట్టించి మూటను రాబట్టుకొనును పొరుగింటివాఁ డెత్తునపుడు చూచినవాని దొంగయనునా? దిక్కు దెసలేక యున్న దానిని భద్రంబుచేయనెంచి యెత్తెననియో లేక పరిహాసంబునకై యెత్తెననియో యేదోయొకటి తలంచును. ఇటమూటయెత్తుట తెరువరికిని పొరుగువానికిని సమాన ధర్మములే యయినను నందలి భావంబులు మాత్రము వేఱువేఱై పోయినవి. సకల విషయంబులందు నిట్లే యెఱింగికొనవలయును. ఇట్లుండుటచేత బోధాదిత్యుని భావంబెఱుంగక త్వరపడి దండించుటచే మనము జాత్యం

ధునివలె పశ్చాత్తాప పడవలసివచ్చును. ఆకథ వినవలతు రేని జెప్పెద. ఆకథ విని తమ కెది యిష్టమో యటులఁ జేయనగును. రాజులు మంత్రుల మాటమీఱి యేకార్యంబును జేయుదు తమకుఁదెలియని వెవ్వియును లేవు. అన జిత్రవర్ముఁడు "బోధభూషణా! ఏదీ యూంతము జాత్యంధుని కథంజెప్పుము. వినవలచెద ననియె

రాజోత్తమా! కర్ణపురంబున ధూర్తుండను నొక బ్రాహ్మణుండుండును అతనికి గయ్యాళియగునొకభార్య వనజాక్షి యనుపేరం బరగును ఇతం డుంఛవృత్తితోఁ గాలంబు కడిపినం జాలుననువాఁడు. భార్యయో యన్ననితరులసంపదకు నోర్వలేనిదై తనకు నట్టిభోగభాగ్యంబులున్నవారివలెఁ దానును సుఖించియుండ నగుంగదాయని యేకారునది. ఇటుల నిరువురిభావంబులుండుటం జేసి పొంతనంబులు సరిపడనివయ్యెను. వనజాక్షి యితరులవలెఁ దానుసుఖించుటకై పొరుగింటి ధనికు నొకని మఱిగెను. ధూర్తుండేమిచేయును? ఏదియైన వనజాక్షి నడిగినయెడ దనపొరుగింటివానిచే నపాయంబు వాటిల్లుట సంశయరహితంబు దివాణంబునఁజెప్పి న్యాయంబుపొందుటకు మిగుల లజ్జకలవాఁడు, అట్లగుటం జేసి విటీవిటుల మనంబులుప్పొంగ నొకనాడుధూర్తుండే యిలువెడలి మదనపురంబునకై వచ్చుచుండెను చేఁతగాను లేని వాఁడగుటం జేసి యచ్చటచ్చట నుంఛవృత్తితో గడుపు నించుకొనుచుండెను.

ఇటులవచ్చుచుండ దారిలో నూఱూరుబిచ్చమెత్తుకొని జీవించు తిరిపెగాండ్రనూక యొకటితగిలెను. తానొంటరిగాబోవ నిచ్చలేనివాఁడై యామూకతోఁ గలసివచ్చుచుండెను అందొకపుట్టుగ్రుడ్డిగలఁడు వానికొక యిల్లాలతని జేయిపట్టుకొని పోవుటకై యుండెను. ఆభాగ్యవతి పురుషులంజూచిన జలించునది. ఆమె యాధూర్తుంగనియె వాని వయోరూపంబులు ఆమె మనంబునీడ్చెను. ఆమె యేమిచేయగలదు? కారణంబు లేకయే మాటమాటికి నతనితో నేదోయొకసంగతి మాటలాడును. వికవికనగును. పైగుడ్డనుబట్టి దిగుచును. ఇటులనుండ మగఁడు గ్రుడ్డివాఁడగుటం జేసి కళంకంబు లేవియు వానికిఁ బొసగినవికావు తా మామూకతోఁజేరి పోవుటకన్న నీబ్రాహ్మణునిసాహయ్యముతో నొంటరిగాబోయినఁ దిరిపె మధికంబుగా దొరుకును గదాయని భార్యకుజెప్పెను ఇట్టిసందు ఎప్పుడెప్పుడు దొఱకునాయని యెదురెదురు చూచునదికావున దానికీమాట రొట్టెవిఱిగి తేనెఁ బడినట్టయ్యె. మగనికి ననుమానంబు పుట్టకుండునటుల హితవచనంబులపోలిక నిట్లులనియె. ప్రాణనాథా! మన మీమూకను సహాయముగాగొని యిదివఱకు నెట్టిసంకటంబు లరసినవారము కాము. తిరిపెము మాత్రము సన్నగిల్లుచున్నదనుట నిర్వివాదాంశమే తిరిపెమెంత దొరకిననేమి దొరకకున్ననేమి అదియెవరికి గావలయును. అందరికివలెఁ దమకును నయనేంద్రముండినయెడల, నేనును శృంగారించుకొని యటునిటు లొయ్యారంపునడకల నడచుటకై ధనంబు కావలయు

ఇపుడు ధనంబును బ్రయాసపడి గడించితి మనుకొందము దాన మన కగుఫలంబేమి? మీరుచూడని వేసంబులు నాకేల. కావున నీమూకను విడనాడి పోవుటనాకు సమ్మతంబుగాదు. తనకు సమ్మతమగుపట్ల నాకును సమ్మతమే యగునిమాట నెగురవేయు మనువయు మగువే అని చెప్పి యూరకుండెను. పుట్టుగ్రుడ్డి దీని మాయికంబుల నెఱుంగలేక చిన్నదానా! నీవు చెప్పెడిమాట యుక్తంబ నలుగురిలోఁ బడిన పాము చానదన్న లోకోక్తి నేనెఱింగినదే. అయినను నలుగురిలోనుండిన మేలు గలదు కీడుగలదు ధనం బెందుకని యంటివి. ధనం బుండిన సొమ్ముల కొక్కటికే యది యుపయోగించునా? మన మెంతవఱకుఁ దిఱిగి బిచ్చమెత్తగలము? దేహంబున సత్తువయుండునపుడే ముల్లెను జేర్చి పెట్టితిమేని సత్తువలే నపుడు దానినిఁ దిని సుఖంబుగా నుండనగును ఈమూకతోనుండిన మనకు జిక్కునది నూకలే ఈ బాపనయ్య ప్రాపున మనమొంటరిగా నూరూరికిఁ బోయి యడిగికొని సేకరింపవచ్చును. నీవు ముందువెనుక లెఱుంగనిది కావున నిటుల మాటలాడెదవని యిల్లాలికి జెప్పెను. అట్టులన కానిమ్మని యిల్లాలు ఎట్టకేల కొప్పుకొనియె. తిరిపెగాండ్రమూక కదలెను. వీరుమువ్వురు శరీరాయాసంబనియు వెనుక వచ్చి కలిసికొనెదమనియు బదులిడ మనకేమని వారు వారు పోయిరి.

మూక కనుమఱిగినంతనే మువ్వురును మఱియొకదారి బట్టి పోవుచుండిరి. గ్రుడ్డివాని యిల్లాలు సైగలచే దనయభీష్టంబును బ్రాహ్మణున కెఱింగించెను బ్రాహ్మణుండును సైగలచేతనే గ్రుడ్డివాని విడచివచ్చిన బాగుండు నని యెఱింగించె అంతట నాయిల్లాలు ప్రాణనాయకా! అంటుమామిడిగున్నలు ఫలభరితంబులై యున్నవి. రెండు మాడేఱికొని యిదో పరుగున వచ్చెద. ఇట నీబాపనయ్యతోడఁ గూర్చొమ్ము అని చెప్పెను. గ్రుడ్డివాఁడు సమ్మతించెను. భాగ్యవతి పండ్లకై పోయెను. గ్రుడ్డివాడును బాపనయ్యయు బుక్కిటిపురాణంబుల జెప్పుకొనుచుండిరి.

గ్రుడ్డివాని యిల్లాలు కొంతదూరముపోయి అయ్యో చచ్చితినే పాము నాకాళ్లకు జుట్టుకొనెగదా! రారమ్మ అని గొంతెత్తి యఱచెను. గ్రుడ్డివాడు అయ్యా మీకు పుణ్యమైయుండును. దాని నాపామునుండి తప్పింపుడు. అని వేడికొనెను. బ్రాహ్మణుండు మందహాసంబుతో అట్టులనే కానిమ్ము. ఇతరులకు నోదుగని దేహంబేలయని పరువునంబోయి యాచెడిపెతో కలిసికొని యథేచ్ఛా విహారంబుల వారిచటికో చనిరి.

గ్రుడ్డివాఁడు వత్తురు వత్తురని యెదురెదుఱు చూచుచుండెను. ఎంతసేపటికిని నెవ్వరినిగానము. అంత పరిపరివిధంబులఁ దలపోయసాగెను ఒకవేళ పాము బ్రాహ్మణుఁడు పోవునంతలో కాటికెనో ఈవార్త యూగ్రుడ్డికేల తెలుపవలయునని పోయెనో? లేక వీనినిగూడ యాపాము కాటికిచంపెనో అటులఁ గాటికియుండిన నాకకూతయైన

వినబడదా? యిది యేటిమాట? పాము చుట్టుకొన్నది అబద్ధము. వీరిరువురకేదో సంకేతముండవలయును ఆప్రకారము కనులు తెలియని నన్నునిట దిగవిడచి యెచటికో లేచిపోయిరి. ఇఁక నేమి చేయుదును? కనులు తెలియనివాని కొక పెండ్లామేల? పెండ్లియాడితినిగో మూకలోనుండక యేల విడిబడిరావలయును. నచ్చినందులకు మేలుశాంతిని పొందితిని. ఓసీ చండాలీ యేమేమో బూటకాలు చేయుచుంటివే. పతివ్రతవలె నటించితివిగదే అవియెల్ల నిపుడేందుబోయెనే ఓసీ బాపడా! బుద్ధిలేని వది పిలిచిన నీవెటుల బోతివిరా! దిక్కుమాలి కనులులేని నన్నునిట దిగవిడువ మీకెట్లు మనంబువచ్చెరా! రెండు మూనాళ్లనాటివానికి నీకేమి నాపైనాసకలదు. చిన్ననాటినుండి నాతో కలసిమెలసియుండిన యిల్లాలికే కోడెవానిం జూచినదే యది యంతయు మటుమాయమై పోయెఁగదా. దైవమా! నన్నిట్లు తెచ్చి యీయరణ్యంబున వైచితివా? నీమనంబు చల్ల చల్లనాయెనా? కంటికిని ద్రపట్టెనా? నీవేమి చేయఁగలవు. నేగడించినముల్లె బలీయమైయున్నది. దానిననుభవింపక తీఱునా? అనినా పోవుచుండెను.

దైవవశంబున నప్పుడొకవర్తకుఁడు మామగారియింటికిఁ బోవువాఁడై యిల్లాలితో వచ్చుచుండెను ఈగ్రుడ్డి యవస్థంగని కనికరించి, దగ్గఱించి యేమని విచారించెను. దనకు జరిగినవాని నెల్లను సవిస్తరంబుగఁ జెప్పియో యని పెద్దపెట్టున నేడువసాగెను. వర్తకుఁడు తన్నోఱింగించి నిన్నుదగ్గరగనున్న యొకపట్టణంబు చేర్చెదను. భయపడకుము అని యభయమిచ్చి యతనికిఁ దాముతెచ్చిన యన్నములోఁ గొంచెముపెట్టి సేదదీర్చిరి. సెట్టి తనభార్యను బిలచి యితఁడు కన్నులెఱుంగనివాఁడు. నావెంట నితని చేయిబట్టికొని యల్లనల్లన బిలుచుకొనిరమ్మని నేముందు పోవుచుండెదనని యె అప్పుడామె నాథా! మీరెఱుంగనిది లేదు. మీమాటను జవదాటుదాననా? అయినను కరుణాపూర్ణులైన తమకు నేనెఱింగినంత తెలుపవలయును గదా ఈగ్రుడ్డివాని చేతులనుబట్టికొని వచ్చుచుండిన నితరులేమనుకొందురు. అతనికి భార్యననియనుకొందురా? వేఱుగాఁ దలంతురా? అదియె నాసందేహము అని విన్నవించెను.

అపుడు సెట్టి భార్యంగని మందహాసంబుచేసి చిన్నదానా! యితరులమాటలకు భయంపడి యితరులకు సహాయంబు చేయరాదా? లోకులు కాకులన్నమాట నెఱుంగవా? నీమనంబున నేకళంకమును లేక యుండునప్పుడు ఇతరుల మాటలం దడవనేల? ఒకచోట నన్నయుఁ జెల్లెయు గూర్చొని మాటలాడుచుండినను వారివారికిఁ దగులఁగట్టునట్టి దుస్స్వభావంబుగలది యీజగంబు. నీవొంటరివై యుండిన యీకార్యంబు జేసిన నటుల దలంతురేకాని నేను దగ్గఱ నున్నపుడటులందలుపరు. నీకాసందియంబు లేల ఆర్తరక్షణమునకు సమయంబు తటస్థించి నపుడు మోకాలొడ్డకుము కానిమ్మని అనియె.

సెట్టిసాని యేమియునసంజాలక గ్రుడ్డివాని చేతులం బట్టికొని వచ్చుచుండెను వారొక పెద్ద పట్టణంబు చేరిరి. అంగడివీధిని జనులు గుములుగూడియుండు తావున వీనిని

గూర్చుండబెట్టిరి. బత్తెమునకై కొంతపైక మొసంగిరి.
అయ్యా ! యిపుడు మిమ్ము నొక గొప్ప రాజధానిని వద
లితిమి ఇటనుండి నీ పొట్టపోసికొనుచుండుము మేము
మాయూరికిఁ బోయి వచ్చెద మనిరి.

సెట్టి నోటనుండి యీమాట వచ్చెనో లేదో గ్రుడ్డి
వాఁడు. అయ్యలారా! యీ యాగడమును వింటిరా!
యీన్యాయ పట్టణంబుననే యిట్టులైన వేఱుచోట్ల నాగతి
యేమి? అయ్యో! నేనేమి చేతునబ్బా రా రండు అని యో
యని యఱచెను. వీని యాగత్యమునకు సెట్టికైనను సెట్టి
సానికైనను నోరు కాళ్లు వచ్చినవికావు. అట్లే గ్రమ్మనై
నిలిచిరి. అక్కడి జనులందఱు వీరిచుట్టును గుంపులుగూ
డిరి. ఏమని విచారించిరి. గ్రుడ్డివాఁ డిట్లనియె.

అయ్యలారా! మీరు ధర్మప్రభువులరు. అదో నిలిచి
యుండువాఁడు వర్తకుఁడట ఇటయుండునది నాయిల్లాలు
నేను గ్రుడ్డినగుటచేత నన్ను నొక చోటనుండి మఱియొక
చోటికిఁ బిలుచుకొని వచ్చుటకు సాహాయ్యురాలై
యుండెను ఇదియే యిచ్చటికిని నన్ను బిలుచుకొని వచ్చిన
దను ఈసంగతి మీ రెఱింగినదే కదా. ఈ పాపిష్ఠి వర్త
కుఁడు ఆకటికి మలమల మాడుచు నేటిప్రొద్దున మాకడ
కువచ్చెను తన సంగతి చెప్పుకొనెను. నేను లోకంబుతో
పాటి వాఁడని చేరదీసి మాకు గల కొలఁదిలో వానికిఁ
గొంతయిచ్చి సేదదీర్చితిని మంచుకు బిఱ్ఱబిగిసి చావనున్న
పామును ప్రొయ్యివద్ద తెచ్చి యుంచిన నది యింటివారిని
గఱువవచ్చినట్లు వీడు నాభార్యకు మచ్చుమందు చల్లెనో

లేక లేనిపోని యాసలంజూపెనో నేనెఱుంగ ఇపుడిదినన్ని
చట దిగనాడి ధనికుఁడైన వానితోఁ బోవనుంకించుచున్నది
వీఁడు సధర్మపరుఁడై నా యిల్లాలని వాదించెడిని ఈగుడ్డి
వానిం గరుణించి నాకు న్యాయంబు కల్పింపుఁడనియె
జనులు గ్రుడ్డివాఁడు చెప్పునదే సరియై యుండనచ్చును.
వర్తకుఁడీ గ్రుడ్డివాని భార్యనయో రూపలావణ్యంబులం
గని యాసించి. దానికి నాసలుచూపి తనవలలో వేసికొని
యుండును. వీరిమాటల వినరాదు. నిజమాడుట కొక్క
నిజమే చాలును వీరినడిగిన నబ్ధమే చెప్పుదురు అబద్ధము
లను స్థాపింపవేనవే లబద్ధముల నిరూపింతురు మనకీజోలి
యేల యని పురరక్షకున కాసంగతి తెలిపిరి. వాఁడు వారి
మువ్వురిని నటనున్న సాక్షులతోఁడ రాజు నెదుటికిఁ గొని
పోయెను.

రాజు విచారింప వర్తకుఁడు జరిగిన సంగతి చెప్పెను.
వాని యిల్లాలు నట్టులే మంచలించెను. గ్రుడ్డివాఁడు నిది
వఱకు జెప్పినట్లే భయపడక చెప్పెను. రాజపుడు వర్త
కుఁడు వానిభార్య చెప్పుమాటల విశ్వసింపక గ్రుడ్డివాని
మాటలే విశ్వసించెను. లోకంబున సంగహీనుల మాట
లబద్ధంబులు కావని నమ్మకముగదా. అంతట రాజువర్త
కుని వానిభార్యను గొఱతవేయు నాజ్ఞాపించెను. గ్రుడ్డి
వాని నొక ప్రదేశంబున విడువుండని యానతిచ్చె గ్రుడ్డి
వాఁడు ఏకాంతంబున నున్నవాఁడై దగ్గఱ నెవరును లేరని
యిట్లు పలవించె.

అయ్యో! దైవమా! నేనొకటి తలువ వేఱొక్కటిగాఁ జేసితివిగదా ఈరాజు కడుం దురాత్ముఁడు సెట్టిసాని నాబాసటజేయునని తలంచియుండ దానిని కూడ నావర్తకుని తోడ కొఱత కెక్కించుమనియెనే! నాతలంపు లెట్లు నెఱవేఱును. తిన్నయింటికిఁ గన్నంబు బెట్టువానికి సుఖంబెట్లు లబ్బు అరణ్యంబునఁ జిక్కువడి చావనున్న నాకు నన్నంబు పెట్టి పెద్ద పట్టణంబునకుఁ దోడితెచ్చి విడచిన ధర్మాత్ముని యాలిని గోరినది కాక వారికి గొఱత వేయున ట్లును జేసితినే ముందేమి పాపముచేసియో కండ్లుపోయి యిల్లాలిని బోగొట్టుకొని కష్టంబుల పాలైతిని. ఈపాపంబునకు నన్నెట్టు లీశ్వరుండు దండించునో యని యంగలార్చుచుండెను

ఈసంగతి విన్నవారు దబ్బునఁ బఱువెత్తివచ్చి రాజున కెఱింగించిరి. రాజులికిపడి ఆదంపతుల దండనను రద్దుపఱచి, వానికి బదులీ పుట్టుగ్రుడ్డును గొఱత వేయ నాజ్ఞాపించెను. ఆదంపతులను దోడితెచ్చి తా జేసిన నేరమునకు క్షమాపణ నడిగికొని బహూకరించి పంపెను.

కావున రాజోత్తమా! యేకార్యమును దీఱ విచారించియే చేయవలయును గాని యూఱక చేయరాదు అనియె రాజు సరి చూత మనియె. బోధభూషణుఁడు సెలవుపుచ్చుకొని తన విడిదికేగెను అంతట రాజు రాణిం గని ఈమువ్వురు మంత్రుల మాటల వింటివిగదా నీకెట్లున్నది? అని యడిగె నాథా! మీకు సమ్మతమైన నాకును సమ్మతమే యని యెప్పుడు చెప్పితినిగదా నన్నేల యడిగెదరు. దేవర

వారిచిత్తము నాభాగ్యమనియె. రాణికింకను గోపమే యని రాజెఱింగెను. మనోహారిణీ ఇంకను దక్కిన వారిని విచారించి వానిపై దోషంబు తేలిన యెడల నూఱక విడతునే? అది రాచపాడియవునే యని సమాధాన పఱిచెను. ఇంతలో తెల్లవారెను కాలకృత్యంబులఁ దీర్చుకొనుటకు రాజు లేచిపోయెను.

కాలకృత్యంబులఁ దీర్చికొని రాజు కొలువు కూటంబునకు వచ్చె, అంతకు మున్న మంత్రి సామంతహిత పురోహిత విద్వాంసకవి గాయక వందిమాగధాదులు సభ జేరియుండ మర్యాద లొనర్ప నంగీకరింపుచు సింహాసనాసీనుండయ్యె. వారలంజూచి యిట్లనియె. సభాసదులారా! మీరలందఱును నామేలును గోరియుండు వారలు మీకొక్క విషయంబు తేటపడంజెప్పెద. దానిని దీఱవిచారించి మీయభిప్రాయంబుల నొసంగుడు అని రాత్రి జరిగిన వర్తమానంబంతయు సాంగోపాంగంబుగ వినిపించెను. వారలు పరి పరి విధంబుల నభిప్రాయంబులంది యొకరితోనొకరు గుసగుసలం బోయిరి. పురజనంబు లిట్టికార్యంబులెందును వినికని యెఱుంగమనిరి. చిరకాలానుభవి యగు సునందుఁడను వృద్ధమంత్రి యిట్లనియె.

రాజోత్తమా! మీసేవకుల గుణంబుల నెఱుంగని వారు కారు. వారల నేరంబులరయ నసమర్థులును గారు. నేరంబుండిన దండింపక మానరు. అదియు పరమధర్మంబని యెఱుంగుదురు. ఇందుల కనుగుణంబుగ నొక పురాణ

కథకలదు. దానిని సావధానంబుగా విని మీరు చేయవల
సిన కార్యంబుల జేయుడు.

మగధదేశంబున పాటలీ పుత్రమనునొక పట్టణంబు
కలదుదానినేలుచుండిన రాజు వీరసింహుండనువాడు ప్రతి
దినము అతిథులకు అన్నము పెట్టుటయు వస్త్రములిచ్చు
టయు మొదలుగాఁగల యనేక ధర్మముల జేయుచుండెను
ఒకనాడొక తపస్విరాజు నొద్దకువచ్చి యాశీర్వదించి యొక
చిలుకనిచ్చి రాజా! ఇది దేవలోకమునందలి చిలుక దీనిని
పంజరంబున బెట్టక భద్రముగా గాపాడు చుండుము. దీన
మీవంశ మభివృద్ధిచెందును. నీపేరును ప్రబలమై దశదిశల
వ్యాపించును. నీరాజ్యము సుభిక్షమైయుండును ఇందులకు
సందియంబులేదు. అనిచెప్పెను. రాజుమంచిదని చిలుకను
దీసికొని మిగులప్రీతితో బెంచుచుండ నది నానాట నభి
వృద్ధి చెందుచుండెను ఈచిలుక యానాటినుండి ప్రతి
దినము దేవలోకంబునకేగి వచ్చును. వచ్చినదే యచ్చట
జరుగు సంగతులనంతయు జెప్పునదియైయుండెను. ఇటు
లుండ నొకనాడీచిలుక దేవలోకమునుండివచ్చుచు ఒక
మామిడి విత్తనమును తీసికొనివచ్చి రాజుచేతనిచ్చి రాజా!
యీవిత్తనమును పాదికట్టి విత్తుము. ఇదియొక మామిడి
చెట్టును కలిగించును దానియందలి పండ్లు నూరువయస్సు
గల ముసలి వారికిచ్చినను యవ్వనవంతులగుదురు అని
చెప్పెను. రాజు మిగులసంతసించి యావిత్తనమును జాగ్ర
తతో విత్తి, నిత్యము నీళ్లుపోయుచుండ కొన్నిదినంబుల
కది యొకచెట్టయ్యెను అందుపూలుపూసి తుదకుకాసి

పండ్లుపండుట కారంభించెను. ఆపండ్లయందొకటిని శో
ధింపవలయు ననియెంచి తనమంత్రులలో బుద్ధిశాలియు
౯౦ యేండ్లు వయస్సు చెల్లినవాడునగు ప్రధాన మంత్రి
కిచ్చి సంగతిని జెప్పెను అతడు రాజుమాటనమ్మి తినెను
ఒకముక్క కడుపున జేరెనో లేదో తోడనే మంత్రి గిరగి
తిరిగి చచ్చెను రాజుమంత్రిని బూడ్చుటకు నుత్తరవియ్య
పరిజనులొక చోటఁబూడ్చిరి దీనిని జూచిరాజునకు నెక్క
డలేని కోపమువచ్చి ఔర! యీపక్షిమాటలవిని మంత్రిని
బోగొట్టుకొన నయ్యెగా. యిదియెంత మోసముజేసెను
దీనినిక ప్రాణముతో నుంచరాదు. బూటకపుతపసిమాట
విని బేలుపోతిమి. ఈచిలుక నన్నుజంపుటకే యీప్రయ
త్నముచేసినది ఎవరికైనను వచ్చునన్న యాశయేగద
దైవాధీనముగా నేను తినకమంత్రికిచ్చినందున నాగండము
తప్పినది. లేనియెడ నేనేయీగతినైయుండును. నన్నుజం
నెంచినది ఇకనేమి చేయజాలదు. నన్నుజంపి, నారాజ
మును తన్ను మొదటనుండి పెంచిన తపసికియ్యవచ్చున
యెంచినది కాబోలు ననితలంచుచుండ దేవలోకమునుం
చిలుకరాగానే దానింబట్టి ముందువెనుకలు చూడక చం
యాచెట్టుకడకు నెవరును పోకుండునటుల కట్టుదిట్టముజే
చుట్టును వెలుగు నాటించెను

అప్పుడా యూరియందొక చాకలిగలడు. వానిపే
అమాసగాడు. వానికి ముదుసలియైన తల్లి అంకు అ
పేరిటిది గలదు. వీరిరువురును తెల్లవారుజామున లే
యూరివారిగుడ్డల నెత్తుకొని చాకికేవుకుబోయి సాయ

త్రము వారివారి నడుపుల వారి వారికందిచ్చి యాయా యిండ్లవారు పెట్టునట్టి సంకటిని తిని కాలము గడుపుచు వచ్చిరి. ఈసంకటియేగాక కొన్నియిండ్లవారు ఒకటో రెండో రూపాయలనుగూడ యిత్తురు. మఱికొందఱు కోతకోయునపుడు మేరలిత్తురు. దీనిచేత వారిజీవనము సుఖముగానే జరుగుచుండెను. అమాసగానికి యుక్తవయస్సువచ్చినదే ముసలిదాని అన్నకూతురగు వెంకిటి యనుదానిని తెచ్చికట్టెను. వెంకిటి బహుమిటారి. అమాసగాడు వానిపేరుకుదగిన వికారరూపి. వీనిని కట్టుకొన్న దోషమేగాని మనసిచ్చి మాటలాడినదిగాదు. అమాసగాడు అఱిక్షణమైన పెండ్లామును వదలడు. వదలిన రూపవంతుఁడైన మరియొకనితో పారిపోవునని భయము వానికధికము. గుడ్డలెత్తునపుడు మాత్రము వీరిరువురు వేఱువేఱుగా పోవుటకలదు. అప్పుడీవెంకిటి అందగాండ్రేయింటనుండురో యాయింటికిబోయి మైలలెత్తుకొనివచ్చును మైలలెత్తునపుడు వారితోనవ్వుచు పైనబడుచు వికారచేష్టలు చేయుచుండును. అట్టివారెవరును లేనపుడు దీనికి మైలలుమోయు మగగాడినపైయిష్టము.

చాకలికి చాకలిదానిపై యిష్టము. చాకలిదానికి గాడిదపైనిష్టమని ఆఱవసామెత వీరియందు నిజమయ్యెను. ఇది యట్లుండనిమ్ము.

ఒకదినము చాకలిఅంకు తనకోడలిపై కొంత సందేహపడి, అమాసగానిని పిలిచి, ఒరే నీపెండ్లాన్ని యిరుగుపొరుగుకు పోకుండా దిట్టముచేయుము అనిచెప్పెను భా-

ర్యను దండించిన దానికికోపము వచ్చునని తలంచి ముసలిముండా! గతికి యింటిలోపడియుండక లేనిపోనిమాటలను నాపెండ్లాముపై జెప్పెదవా? కండ్లులేని ముండాయని కొట్టుచుండెను. ఇంతలో మిటారియగు వానిపెండ్లాము పెరటినుండివచ్చి చూచితివా! నీయమ్మ నాపైన లేనిపోనిదెల్ల యిటులనే చెప్పుచున్నది. నన్ను తఱిమివేసి తానుండవలెనను జ్ఞాపకము తనకున్నట్లున్నది. అనిచెప్ప పెండ్లామింతవఱకు సల్లాపములాడనిది కావున అమాసగానికి ఎక్కడలేని యాసవచ్చి పెండ్లామునుజేరదీసి కౌగలించుకొనెను.

తనమాట నబద్ధముచేసి తన్నుగొట్టుటయు తనకెదుటనే చెప్పరాని మాటలజెప్పిన భార్యను బుజ్జగించుటయు అంకుజూచి ప్రాణముపైవిసికి యికపై వీరిమొగంబును జూడరాదని యెంచుకొనెను. అమాసగాడును వెంకిటియు చాకిరేవుకుబోయిరి. అంకు తనకిదే సమయమని రాజుతోటకుబోయెను. అచటికి బోవుటకు గారణమేమనిన,— రాజుతోటలో మంత్రితిన్న పండుకాచిన చెట్టొకటియున్నదని యందఱికి దెలిసినదేకదా. తానును ఆపండును తిని మంత్రివలెనే చావవచ్చునని పోయెను దైవవశంబుననచట అనేకపండ్లు రాలియుండెను. మంచిపండని తెలిసియుండిన నన్నిచిక్కునా? దానిలో అయిదారుపండ్లను ముసలిది యేఱుకొనితినెను, ఒక పండునుతినిన చత్తునోచావనో యనుభయముచే ఒక్కతూరిగా అయిదారుపండ్లు తినినది. తానొకటితలచిన దైవమొకటి తలచునన్నట్లు పండ్లను

తిన్నతోడనే ముసలితనము మాఱి పదియారేండ్ల బాల కొమార్తె యయ్యెను. ముసలిది చూచి యిదియేమి కలయో? కలగా దిది స్వర్గమా? స్వర్గమైనయెడ నీచెట్టుండునా? స్వర్గము కాదు! ఇదిభూలోకమే! ఇదియేమిమాయ అని దిగ్భ్రమచెందెను ఆతోటకావు లాయాశ్చర్యమును జూచి రాజుతో జెప్పిరి రాజామాటలవినక రెండుపండ్లను దెప్పించి యిద్దరు ముసలి వారికిచ్చెను. వారు నదేప్రకారము బాలురైరి. రాజునకు మితిలేని దుఃఖము వచ్చెను. ఇట్టిసంజీవిని దెచ్చియిచ్చిన చిలుకను జంపితిని గదా ఇట్టి నేనుండియు ప్రయోజనమేమని తనపట్టాకత్తితో తలను దఱిగికొని ప్రాణంబుల వదలెను.

కావున నెవరును ముందు వెనుకలుచూడక యేకార్యమును జేయరాదు. ఎదియును జేయుటకు మునుపు యోచించియే చేయవలెను. అని సునందుఁడు చెప్ప నతని యింగితం బెఱింగి, బోధాదిత్యాదిమంత్రుల నలుఁవురును గొలువునకు రప్పించె. తగిన చోటులఁ గూర్చుండ నియమించి, బోధాదిత్యునకుఁ దనకుంగల కోపంబడంచికొని యిట్లనియె.

బోధాదిత్యా! నీవు రాత్రి నాపడకయింటికి వచ్చి యేమిసేసితివి. సకల ధర్మంబుల నెఱింగిన నీవే యిటులం జేయ నితరు లెట్లుచేయరు నీవటులఁ జేయుటకుఁ గారణంబేమి? యని యడిగె అంతట బోధాదిత్యుఁడు రాజా! ధర్మాధర్మవివేచనులగు నీసభవారి యెదుటఁ గలిగిన మాట కలిగినట్లు చెప్పుటకు వెనుదీయనేల? ఒడిని ధనం

బుండినఁగదా యడవిని భయమొందను నామనఃపూర్తిగఁ దమకు నవమానంబు కలుగం చేయవలయునని యెంచిన వాఁడంగాను తమకిదివఱకు మేలొనగూర్చుటలో నాప్రాణంబుల నర్పింప నుద్యుక్తుండనగు నేను నిపుడు మాత్రము కీడుంగూర్పఁజాలుదునే.

త్రోవలోఁబోవు నట్టి యొకఁడు తన్నన్నమడుగఁ దా దెచ్చికొన్నందులోఁ గొంచె మొకబాట సారిపెట్టెను. అన్నంబునుజూచి నాటివఱకు మూన్నాళ్లగుటచేఁ తొందఱగా నా యన్నంబు మ్రింగనది గొంతులోఁ జిక్కికొని వాఁడు మరణించెను. బాటసారి యీ గోడు మన కేల యని పోక, యొకమనుజుఁ డనాథుఁడై చచ్చి పడియుండ వానిని సంస్కరింపక యెటులఁబోవనగునాయని చింతించి తన సహాయమునకై దగ్గఱనున్న యగ్రహారికులం బిలిచెను. వారు వచ్చి యాప్రేతంబును జూచిరి. ఆ చచ్చిన బ్రాహ్మణుఁడు విధివశంబున నాయగ్రహారికుఁడై యుండె. వారా సంగతి నతని కొడుకులకుఁ జెప్పిరి. మూన్నాళ్లకు మునుపు తిండి వేయలేక మెడ గెంటి పంపిన యతని కొడుకులు బాటసారిచేఁ జచ్చెనన్న వార్తవిని పరువు లిడివచ్చి అయ్యలారా! వింటిరా యీ యాగడము మాతండ్రి కొంత ధనమెత్తికొని మాబంధువుల కడకుఁ బోవునట్లు చెప్పి వచ్చెను. ఇపుడిట్లు చచ్చెను. దీనింజూడ వీఁడు

మాతండ్రికి విషంబు పెట్టి ధనం బపహరించికొని యతని
పోఁబడి తెలియకుండుటకై కాల్పనుకరించుచున్నవాఁడు
మాతండ్రి యితండనియు నితనిది ఘాయారే యనియు
తెలిసియుండిన మనలంబిలచి యుండడు. అనినిందమో
పిరి బాటసారి యేమనినను నతనిమాట యెక్కడికెక్కును.
బైటియూర నతని నమ్మువారెవరు?

అంతట నాయూరివారు బాటసారింజూచి ఓరీ! నీవు
చూచుటకు బ్రాహ్మణుఁడవైనను జండాలుండవు. నిన్నుఁ
దాక నీతో మాటలాడ మాకును జండాలత్వంబు ప్రాపిం
చును. అందులకు సందియంబులేదు. నిన్ను రాజు దగ్గ
ఱకుఁ గొనిపోవు వఱకును నీభద్రకాళి దేవళంబునందె
యుండుమని పెడరెక్కలు విఱిచికట్టి లోనికిఁద్రోసి తలు
పులఁ దాళంబులు పెట్టికొనిపోయిరి.

బందెయొందుఁ బడిన వానివలె నాబ్రాహ్మణుడు ఇటు
లం దలపోయందొడంగె అయ్యో! యిపేయేమి బెషదవ
చ్చెను. నేనూఱక త్రోవలోఁబోక వానిని విచారింపనేల?
విచారించితినను కొందము. వానికన్నము పెట్టనేల? అన్న
మిచ్చితినిబో వాండు కుదురుగా దినక ఆతురతతో తిన
నేల? తినెను బోచావనేల? చచ్చెనుబో వానిని గాల్ప
నెంచనేల? ఆపని నేనేచేయక యితరుల సహాయంబులం
దుటకుఁ బోవనేల? అని యోచించి, చేయునదిలేక భద్ర
కాళిని గొనియాడె ఆమెయూరినంతయు గాల్పించెను

ఊరి వారలిదియేమై యుండునా యని తలపోయఁ దొడం
గిరి. వారిలో నొకనిపై కాళికాదేవి యావేశమై సంగ
తినంతయుఁ జెప్పెను. అంతట వారు బుద్ధితెచ్చుకొని
బ్రాహ్మణుని కట్లువిడిపించి పారితోషికంబులిచ్చి క్షమా
పణ నడిగికొని పంపిరి.

ఓరాజా! తమకు నేమేలుచేయఁబోయి యిట్టియగడుకు
పాత్రుండనైతిని జరిగిన సమాచారమేమన నేను మొన్న
టిరాత్రి యూరిగస్తుకై పోయి భద్రకాళి వలనఁ దమకు
వచ్చు విపత్తుల నెఱింగి యందులకుఁ బ్రతీకారమునకై
కొన్నింటిని యోచించి యదే ప్రకారంబుచేసితిని అని
జరిగిన సంగతిని జరిగినట్లుగ నొకటియు విడువకపూస
గ్రుచ్చినట్లు చెప్పి ఋజువు పఱచెను. అందఱు మేలుమే
లని శ్లాఘించిరి రాజు సమాచార మంతయు దానికిఁ
జెప్పి పంపెను. రాణి సంతోషమందెను రాజును జింతా
క్రాంతుఁడై మంత్రిసత్తమా! నాకు మేలొన గూర్పవ
చ్చిన నిన్ను నిరపరాధిని నాపరాధిగాఁ దలంచి శిక్షింప
నుంటినిగదా ఈ మంత్రి వరుల బుద్ధి కౌశల్యంబుచేనే
నాయుగమునుండి తప్పితిని లేకున్న నాగతి యేమగునో
యెవరి కెఱుక.

ఈ నాసంగతి రక్షింతునన్నవాని భక్షింతుననునట్లు
న్నది పాపమొకటి నిప్పునందుగులకొనికష్టపడి త్రోవం
బోవు నొకనింగసి అయ్యా నన్నుయిక్కట్టునుండి తప్పిం

పుము. అని వేడ నతండట్లుచేసె. ఇక్కట్టునుండి తప్పించుకొన్నతోడనే యాపాము అతనిని మ్రింగవచ్చెను. ఇది యేమియని బాటసారియడిగె. ఆకలి కేమిచేయువచ్చునని పాము బదులుచెప్పెను. రక్షించినవారల భక్షించుటయే పరమధర్మమని యనుకొంటివా యనియె. తన్నువిడచిన ధర్మమెందైన గలదేయని పాముచెప్పెను అటులైన నా వారితో జెప్పివచ్చి నీకు నాహారమగుదునని గట్టిమాట చెప్పి వారివారల సమ్మతింపజేసి తినుమని పాముకెదుర నిలిచెను. పాము బుద్ధితెచ్చుకొని నాగరత్నంబొకటినిచ్చి నీవు నీవారితో సుఖంబుండుమని యెక్కటొక్కండూరెను. బాటసారి తనయింటికేగెను.

అని రాజుచెప్ప నందఱు సంతసించిరి. అదిమొదలు మంత్రులు రాజునకు నమ్మినబంటులైరి. అతండు ప్రజల దనపడ్డలవలెఁ జూచుచుండ రామరాజ్యంబువోలె నారాజ్యము వర్ధిల్లుచుండెను.

సమాప్తము.

శ్రీవేంకటేశ్వర గుర్వర్పణమస్తు.

5. ప. చీమగుంపులచాలు, చెలువు, ఒప్పరేఖ, పామినతీరున, పనులు, అనబడును.

అ. చీమగుంపులచాలు-చీమలగుంపుయొక్క చాలు, చెలువు-అందము, ఒప్పన్-ఒప్పునట్లు, చక్కగా నేర్పడునట్లు, రేఖ-గీఱ, పామినతీరున్-గీచినరీతిని, పనులు-(పూనిన) పనులు, అగపడున్-సిద్ధించును.

తా. చీమలగుంపులు చేరినట్లు కార్యంబులు సమకూడును.

6. ప. తాన్, ఈయన్, కల, తిండి, తగన్, ఇడువాఁడు, పూనికతోన్, చూడన్, పుణ్యాత్ముఁడు, ఇలను.

అ. తాను-(ఒకమనుష్యుఁడు) స్వయముగా, ఈఁగల-పెట్టగల, తిండి-భోజనమును. తగన్-మర్యాదతో, ఇడువాఁడు-పెట్టువాఁడు, పూనికతోన్-ప్రయత్నముతో, చూడన్-విచారింపఁగా, ఇలను-భూమిలో, పుణ్యాత్ముఁడు-ధర్మముచేయువాఁడు.

...నా-గుంటలలోను-పీఁకుము-పోవద్దు, చె...
నాకుచేతులలో సత్తువయున్నదని, ఈతన్ బ్రకుము-కొట్టవద్దు, పుత్రా-కొడుకా, జలశ్శయముగు, మొఱఁగన్-తెలియుట, నీకు ధ్యమే-వశమే.

తా. కొడుకా నీళ్ళలోఁతు దెలియకనీ దుగనుక లీవుదినములలో నూరిబైటబో గుంటలలో నీఁతకొట్టవద్దు సుమా అని.

7. పదవిభాగము. రాత్రివేళన్, మెచస్సన్, వీథికిన్, పోకుముఅయ్య. పురుగుపు గాత్రమునక్కలు, మొల్లన్, గాండ్రించి, పైడిసికొన్నన్, జ్వరము, వచ్చును.

అర్థము. పుత్రా-కొడుకా, రాత్రిపె తరువాత, ఎవరు-నీస్నేహితులెవ్వరుగాని, మకొనుటకు బిలచినట్లయిన, వీథికిన్-వీథి

ద్యములకు అర్థాదులు.

పురుగుపుట్రలు-తేళ్ళు,పాములు మొద తిరుగుచుండును, గాఁ(ట)కుక్కలు ఎల్లన ప్పియు, గాండ్రించి-తలయెత్తి యఱచి, ందికిదుముకును, జడిసికొన్న - భయపడిన యు-కాక, వచ్చును-తగులును.

దోవలో తేళ్లు పాములువుండును. ఏ గుదుః పైబడును. అప్పుడు భయపడితే కావున రాత్రిలలో "నెవరు" పిలిచిన

యు అని.

గచుట్టలు, బీడీలును, సిగరెట్లును, తా చెడిపోవును, నీసొగసైన రొమ్ముభాగము గుఱ, చిన్ననాడు, ఏ, నమ్ముము,పుత్రా.

పొగచుట్టలను-పొగాకుచుట్టలను, బీడీలు ను, సిగరెట్లను - ఆపేరుగల చుట్టలను, గవద్దు, పుత్రా-కొడుకా, నీసొగసైన - నియందమయునవక్షస్థలము, చిన్ననాడే- చెడిబోవును-యెండుకొనిబోవును, నగుబా ఏ, అగుర్ - సంభవించును.

ఁడా, నీవుచిన్నపుడె సిగరెట్లు, బీడీలు మొదలు పెట్టితె, నీ యెదురు రొమ్ము వునుగాన వానిని త్రాగవద్దుసుమా అ

...లు అర్థాదులు సంపూర్ణము.

ద్విపదలు.

1. ప. ఎందుర్,చూచిరన్,మఱి,ఏవేళన్,ఐనన్,క్రం దున,దేవుడు,గదిసి,ఏ,ఉండు.

అ. ఎందుచూచిరన్-ఎక్కడచూచినను, మఱి-ఇంక ను, ఏవేళనైనన్-ఏసమయమునందైనను,దేవుడు-దేవుడు, క్రందురన్-సందడిగా, కదిసియే-దగ్గరచేరియే, ఉండున్ ఉండును.

తా. దేవుడెప్పుడు నైనను ఏవేళనైనను ఉండియుండును.

2. ప. ఒప్పు,ఐనపని,సదా,ఒనరించు చుండు, తప్పి నపనికిన్,ఎప్పు,తలపెట్టన్,పోకు.

అ. ఒప్పు-తప్పిదము, ఐనపనికిన్-అయినట్టిపనిని, స దా-ఎల్లప్పుడు, ఒనరించుచుండుము-(నీవు) చేయుచుండు ము,తప్పైనపనికిన్-తప్పిదమైనపనికి, ఎప్పుడున్-ఏకాలము నందును, తలపెట్టబోకుము-(నీవు) మొదలుపెట్టకుము.

తా. తగినకార్యము ఎప్పుడును జేయుము, తగనికార్య ము ఎప్పుడు జేయబోకుమని.

3. ప. కోపంబు,కారాదు,కులము,ఎల్లన్, చెఱుచు, ఓపిక,కులము,ఎల్ల,ఒగి,వృద్ధిపఱచు.

అ. కోపంబు-క్రోధము, కారాదు-కూడదు, (కలిగిన యెడ) కులమెల్లన్-(కోపముగలవాని) వంశమునెల్ల, చెఱు చు-నాశముచేయును, ఓపిక-ఓర్పు, కులమెల్లన్-వంశము నంతయు, ఒగిన్-క్రమముగా, వృద్ధిపరచున్-ఎక్కువయ గునట్లుచేయును.



END OF
TITLE